
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
బుధవారం 21 జూన్ 2023

రుణమాఫీ అమలు చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

రాష్ట్ర రైతాంగాన్ని 2018లో సీఎంకేసీఆర్ హామీ ఇచ్చిన లక్ష రూపాయలులోపు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్కె.యాకుబ్ డిమాండ్ చేశారు.మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.తహసీల్దార్ కార్తీక్‌కు వినతిపత్రం అందజేశారు.ముఖ్యమంత్రి ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన రుణమాఫీ అమలు చేయలేదన్నారు.నాలుగున్నరేండ్లు గడుస్తున్నా రుణమాఫీ అమలుకు నోచలేదన్నారు. రుణమాఫీ కాక కొత్త రుణాలివ్వక అప్పులు చేసి రైతులు ఆర్థికంగా చితికి పోయారన్నారు.ఈ కార్యక్రమంలో తుమ్మల సైదయ్య, దోసపాటి భిక్షం, యానాల సోమయ్యపఠాన్, మైబెల్లి, బొల్లేపల్లి శ్రీనివాస్ ,జుట్టుకొండ శ్రీనివాస్, హుస్సేన్, సత్యనారాయణరెడ్డి, సైదిరెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకన్న సైదులు, సాయిసందీప్, మహేశ్, వెంకటయ్య పాల్గొన్నారు.

అక్రమ వెంచర్ల యజమానులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అక్రమంగా వెంచర్లు చేసి ప్లాట్లు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, తేజ రాజానాయక్ మంగళవారం విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 30 ఎకరాల్లో అక్రమ వెంచర్ వెలిశాయన్నారు.డీటీసీపీ అనుమతుల్లేకుండా, నాలా అనుమతులు తీసుకొని అక్రమ రిజిస్ట్రేషన్లు చేసస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.మున్సిపాలిటీకి ఇవ్వాల్సిన 10 శాతం భూమిని కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు.



అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా ఆరు నెలల గడువు ఉండడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ప్రధాన పార్టీలు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజల పట్టు కోసం పాకులాడుతున్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఒకరిపై మరొకరు మాటల యుద్ధంతో రాజకీయాన్ని రసవత్తరంగా మార్చుతున్నారు. క్షేత్రస్థాయి సమావేశాలతోనే కమలం పార్టీ కాలం గడుపుతుంది. కేవలం వామపక్షాలు మాత్రమే ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తున్నాయి. రైతులు, కార్మికులు పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దశల వారి ఉద్యమాలు చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వైఎస్ఆర్‌టీపీ, బీఎస్పీ పార్టీల ఉనికి కనిపించడం లేదు. వాపక్షాలు తప్ప మిగిలిన పార్టీలన్నీ పట్టు కోసం ఆరాటపడుతున్నారు. ప్రధాన కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలతో జనం మధ్యలో నిలుస్తున్నారు. అధికార టీఆర్ఎస్ పార్టీ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రతిరోజు ఒక శాఖ దినోత్సవం నిర్వహిస్తూ జన సమీకరణ చేసి నాటి అభివృద్ధి నేడు జరిగిన అభివృద్ధి పై ప్రజలకు వివరిస్తూ చైతన్య పరుస్తున్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలో అప్పుడే ఎన్నికల వాతావరణము నెలకొంది.

పట్టుకోసం పాకులాటలు

- దశాబ్ది ఉత్సవాలతో బీఆర్ఎస్
- పాదయాత్రలతో హస్తం
- ప్రజా సమస్యలపై వామపక్షాల పోరాటాలు
- క్షేత్ర సాయి సమావేశాలతో కమలం
- కానరాని వైస్సార్‌టీపీ ,బీఎస్పీ
- మాటల యుద్ధంలో అధికారం, ప్రతిపక్షం
- వేడెక్కిస్తున్న ఉమ్మడి జిల్లా రాజకీయాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఈనెల 15న ఉమ్మడి నల్గొండ జిల్లాకు చేరుకుంది. ఆ పాదయాత్రలో జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలను టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు. ఆ మరుసటి రోజే అధికార పార్టీ నాయకులు విమర్శలను తిప్పి కొట్టడం జిల్లాలోని కాంగ్రెస్ పెద్దలపై విరుచుకుపడడంతో గత కొన్ని రోజులుగా మాటలు యుద్ధం కొనసాగుతోంది. జిల్లా అభివృద్ధిపై బీఆర్ఎస్ కాంగ్రెస్ చేసిన పనులను వివరించుకుంటూనే వారి వైఫల్యాలను ఒకరిపై ఒకరు ఎండగట్టడంతో జిల్లాలో రాజకీయం వేడెక్కింది. జిల్లాకు మంత్రి జగదీశ్‌రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి ఏమి అభివృద్ధి చేయలేదని భట్టి విక్రమార్క ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. ఒక దశలో గుత్తా సుఖేందర్ రెడ్డిని పొద్దు తిరగుడు పువ్వు(ఏ పార్టీ అధికారంలోకి ఉంటే ఆ పార్టీలోకి) అని విమర్శించారు. దీంతో ఆ మరుసటి రోజే కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ద్రోహులని, గమ్యం గమనం లేక భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్నాడని, వారు నిర్వహించిన నల్గొండ సభలో పట్టుమని 150 మంది కూడా హాజరు కాలేదని విమర్శించారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న నలుగురు పెద్దలు కూడా ముఖ్యమంత్రులేనని ప్రతి విమర్శ చేశారు. ఇప్పుడు భట్టి విక్రమార్క పాదయాత్ర యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాలో పూర్తికాగా మరో నాలుగులపాటు సూర్యాపేట జిల్లాలో కొనసాగనుంది. అప్పటివరకు ఇరు పార్టీల మధ్య ఘాటు విమర్శలు చేసుకునే అవకాశం లేకపోలేదు.

జనంలోకి పార్టీలు

ఎన్నికల సంఘం దగ్గర పడుతున్న కొద్ది ప్రధాన పార్టీలు జనంలోకి తీసుకెళ్తున్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీ దశాబ్ద ఉత్సవాల పేరిట ప్రతిరోజు ప్రగతి దినోత్సవాలు నిర్వహిస్తున్నది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ప్రతిరోజు ఒక శాఖ ప్రగతి దినోత్సవం చేస్తున్నారు. ఈనెల 22న దశాబ్ది ఉత్సవాలు ముగియానున్నాయి. ఉత్సవాల్లో ప్రతిరోజు జన సమీకరణ చేస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమాలను ప్రజలకు వివరిస్తున్నారు. వచ్చిన ప్రజలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నారు. ఆయా నియోజవర్గాలలో తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమాలను ఎమ్మెల్యేలు వివరించి వచ్చే ఎన్నికల్లో తనను కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం పాదయాత్ర పేరిట జనంలోకి వెళ్తూ అధికార బీఆర్ఎస్ పార్టీ విధానాలను ఎండగడుతున్నారు. ఇటీవల రాహుల్ గాంధీ చేపట్టిన హాత్ సే హాత్ జోడయాత్రలో భాగంగా మిర్యాలగూడ, సూర్యాపేట, ఆలేరు, భువనగిరి, నకిరేకల్ నియోజవర్గాలలో పాదయాత్రలు చేపట్టారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజవర్గాలలో మండల స్థాయిలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ప్రస్తుతం కుందూరు జానారెడ్డి తనయుడు జయవీర్ రెడ్డి గిరిజన పాదయాత్ర చేపట్టారు. మిగిలిన నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జనంలోకి వెళ్లేందుకు భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తున్నారు. ఇక కమలం పార్టీ క్షేత్రస్థాయిలో సమావేశాలు జరుపుతూ కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నది. కార్నర్ మీటింగ్ పతాధికారుల సమావేశం నిర్వహిస్తున్నారు. వైఎస్ఆర్‌టీపీ, బీఎస్పీ ఉనికి జిల్లాలో కనిపించడం లేదు. కనీసం ప్రజలు చర్చించుకునే స్థాయిలో కూడా ఈ రెండు పార్టీలు లేవు .ఇప్పటివరకు ఈ రెండు పార్టీలు జిల్లాలో అడపాదడప తప్ప జనంలోకి వెళ్లే కార్యక్రమాలు చేపట్టలేదు.

ప్రజా సమస్యలపై వామపక్షాల పోరాటాలు

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలపై వాపక్షాలు బలమైన ఉద్యమాలు చేస్తున్నారు. రైతులు కార్మికులు పేద వర్గాల సమస్యలపై ఉద్యమాలు చేస్తూ ప్రభుత్వాల విధానాలను ఎండగడతున్నారు. నల్గొండ మిర్యాలగూడ నకిరేకల్ నియోజకవర్గం ప్రధాన సమస్యలపై సీపీఐ(ఎం) పాదయాత్రలు కూడా చేసింది. మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నేతృత్వంలో అనేక సమస్యలపై పాదయాత్రలు చేసి అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. వాటి పరిష్కారం కోసం అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఇటీవల ఎడమ కాలువ లైనింగ్ పనులపై సుమారు రెండు కిలోమీటర్ల వరకు కాలువలో నడిచి అధ్వానంగా ఉన్న కాలువ పరిస్థితిని ప్రభుత్వం తీసుకెళ్లారు. అదేవిధంగా లిఫ్టుల పరిస్థితిపై వివరాలు సేకరించి వెంటనే మరమ్మతులు చేయాలని ముఖ్యమంత్రికి లేఖ రాశారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తలను రాజకీయ చైతన్యం చేస్తున్నారు. ఇటీవల సీపీఐ జిల్లాలో పెండింగ్ ఉన్న ప్రాజెక్టును పూర్తి చేయాలని పాదయాత్ర చేపట్టింది. మునుగోడు, దేవరకొండ నియోజకవర్గంలో ప్రజా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారు.

జోరుగా సర్వేలు గెలుపు ఓటములపై చర్చ

వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుంది ...ఏ పార్టీ నుంచి ఏ అభ్యర్థి నిలబడే అవకాశాలు ఉన్నాయి.. ఈ అభ్యర్థికి ప్రజాబలం ఉంది... రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది అనే అంశాలపై ఆయా స్వచ్ఛంద సంస్థలు టీవీ ఛానళ్లు, పత్రికలు, పార్టీల ప్రయివేటు సర్వేలు జరుగుతున్నాయి. సర్వేల ప్రతినిధులు అన్ని నియోజకవర్గాల్లోని గ్రామాల్లో ,పట్టణాల్లో తిరుగుతూ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ జనం నాడిని కనిపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార పార్టీ పనితీరు ఎలా ఉంది... స్థానిక ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది అంశంపై ప్రధానంగా సర్వే నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి ఎలా ఉంది అనే అంశంపై కూడా ప్రజల నుండి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. ప్రతినెలా సర్వేలు నిర్వహిస్తూ అభ్యర్థుల బలాలు బలహీనతలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తున్నారు. ప్రధాన పార్టీల ఓటు బ్యాంకులు, అభ్యర్థుల బలాలు బలహీనతలను సేకరిస్తున్నారు. ఏర్పాటు నుంచి ఎవరెవరు పోటీ పడుతున్నారు... ఎవరికి గెలుపు అవకాశాలు ఉన్నాయి... ఎవరికి ఏ పార్టీ నుంచి టిక్కెట్టు దక్కుతుంది అనే అంశాలపై ఆరా తీస్తున్నారు. మరోపక్క నియోజవర్గాలలో ఏ పార్టీ నుంచి ఎవరు పోటీ చేస్తారు ఎవరికి గెలుపు అవకాశాలు ఉంటాయి అనే అంశంపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. నలుగురు కూడిన చోట హోటల్లో, రెస్టారెంట్లో టీ స్టాల్ వద్ద రాజకీయ చర్చ జోరుగా సాగుతోంది. ఎక్కడ చూసినా రాజకీయ చర్చనే జరుగుతున్నది.

కమ్యూనిస్టులు ఉన్నంతకాలం

తెలంగాణలో బీజేపీకి స్థానం లేదు

- మోదీ నుంచి రాజ్యాంగాన్ని కాపాడాలి
- మిర్యాలగూడలో సీపీఐ(ఎం) ముఖ్యకార్యకర్తల సమావేశంలో రాఘవులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

కమ్యూనిస్టులు ఉన్నంతకాలం తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ. రాఘవులు అన్నారు.నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని వైష్ణవి గ్రాండ్‌హోటల్‌లో మంగళవారం నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ప్రస్తుత రాజకీయాల పరిస్థితులు- మన కర్తవ్యాలు అనే అంశంపై మాట్లాడారు.ప్రజాఉద్యమాలు ఉన్న ప్రాంతాలలో బీజేపీ ఆటలు సాగవన్నారు.బీజేపీ మత రాజకీయాలు చేస్తుందని, ఆ ప్రమాదం నుండి ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాల వైపు తిప్పాలని కోరారు.ప్రజాఉద్యమాలకు అండగా ఉండడానికి శాసనసభలో కమ్యూనిస్టులు పార్టీల ప్రాతినిధ్యం అవసరమని చెప్పారు. అఖిల భారత కమిటీ నిర్ణయం మేరకు ఆయా రాష్ట్రాలలో సర్దుబాటు చేసుకునే వీలుందని చెప్పారు.బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న వారికి కలుపుకుపోతున్నామని తెలిపారు.12 శాతం జనాభా ఉన్న ముస్లిముల సహకారంతోనే ఇప్పటివరకు పార్టీలు అధికారంలోకి చేపట్టారని గుర్తు చేశారు.సంక్షేమపథకాలు అభివృద్ధి కొంతవరకు ఓట్లు రాబట్టే అవకాశం ఉన్నప్పటికీ, ప్రధానంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ద్వారానే అత్యధిక ఓట్లు సాధించొచ్చన్నారు.బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు.మోడీ మరోసారి అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం, లౌకికవాదం ధ్వంసమవుతుందన్నారు.మోడీకి మళ్లీ అధికారం ఇస్తే దేశాన్ని పూర్తిగా మత రాజకీయంగా మారుతాడని విమర్శించారు. మోడీ వస్తే రైస్ మిల్లులన్ని ఆదాని రైస్‌మిల్లులుగా మారిపోతాయని చెప్పారు.నల్లచట్టాలు మళ్లీ అమలు చేసే అవకాశం లేకపోలేదని తెలిపారు.ఇప్పటికీ ఎరువులు, గ్యాస్‌పై సబ్సిడీలు ఎత్తేసి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగేందుకు కారణమయ్యారని విమర్శించారు.ప్రజల్లో వ్యతిరేకత లేకుండా చేసేందుకు మత ప్రచారాన్ని తీసుకొస్తున్నాడని ధ్వజమెత్తారు.రాష్ట్రాలకు ఇవ్వాల్సిన వాటా ఇవ్వకుండా కేంద్రం వివక్ష చూపుతుందని విమర్శించారు.ప్రధానంగా ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు నిధులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.చివరికి అప్పులు తెచ్చుకున్నందుకు కూడా కేంద్రం అనుమతి తీసుకున్న పరిస్థితి ఏర్పడిందని, వారు చెప్పే పథకాలు అమలు చేస్తేనే అప్పులు పుట్టుతున్నాయన్నారు.అందులో ఏపీ ముఖ్యమంత్రి జగన్ ముందంజలో ఉన్నారని తెలిపారు.ఉత్తర భారత దేశంలో మోడీకి మిత్రులు తగ్గిపోతున్నారని, దానిని కవర్ చేసుకునేందుకు దక్షిణ భారతదేశంలో ప్రధానంగా తెలంగాణపై ఫోకస్ పెట్టారని చెప్పారు. అక్కడ సీటు తగ్గిన ఇక్కడ వచ్చిన సీట్లతో సర్దుబాటు చేసుకోవాలని చూస్తున్నారని విమర్శించారు.భవిష్యత్‌లో మోడీ ఉంటే ప్రతిపక్షాలు కనుమరుగవుతాయన్నారు.మోడీ విధానాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తీగల సాగర్,జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగలేదని నిరూపిస్తే క్షమాపణలకు సిద్ధం

- జరిగిన అభివృద్ధి నిరూపిస్తే ముక్కులు నేలకు రాస్తారా
- విద్యా దినోత్సవంలో కాంగ్రెస్ నేతలకు మంత్రి జగదీశ్ రెడ్డి సవాల్



నవతెలంగాణ -నల్లగొండ

తొమ్మిదేండ్ల వ్యవధిలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని నిరూపిస్తే కాంగ్రెస్ నేతలు ముక్కు నేలకు రాస్తారా అని మంత్రి జగదీశ్ రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర అవతరణ దశాబ్దిఉత్సవాలలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన విద్యా దినోత్సవ వేడుకలో మంత్రి మాట్లాడారు. అభివృద్ధి జరగలేదని నిరూపిస్తే క్షమాపణ చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నమాన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తొమ్మిదేండ్లలోజరిగిన అభివృద్ధికి జరుగుతున్న దశాబ్దిఉత్సవాలు తార్కాణమని స్పష్టం చేశారు. అధికారిక లెక్కలు జరిగిన అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనమన్నారు. గడిచిన తొమ్మిదేండ్ల వ్యవధిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా విద్యా రంగంలో సాధించిన విజయాలను ఆయన గణాంకాలతో సహా సోదాహరణంగా వివరించారు. అదే సందర్భంగా ఇతర జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ముఖ్యమంత్రి కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి అంటూ చేసిన డిమాండ్ పై ఆయన ఘాటుగా స్పందించారు. తొమ్మిదేండ్ల వ్యవధిలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని నిరూపిస్తే కాంగ్రెస్ నేతలు ముక్కులు గల్లీ నుండి ఢిల్లీ వరకు నేలకు రాస్తారా అంటూ సవాల్ విసిరారు. నాణ్యమైన విద్యకు ప్రభుత్వ పాఠశాలలు కేంద్రంగా మారాయని పేర్కొన్నారు. అందుకు తొమ్మిదేళ్ల వ్యవధిలో సాధించిన అద్భుతమైన ఫలితాలే తార్కాణమని స్పష్టం చేశారు. అందుకు విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయుల శ్రమ కారణమన్నారు. సర్కార్ బళ్లకు పెరుగుతున్న సంఖ్యనే ప్రభుత్వ పాఠశాలల పనితీరును ప్రతిబింబింప చేస్తుందన్నారు. కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, కార్పొరేషన్ చైర్మెన్లు రాం చంద్ర నాయక్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, ,అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా,మున్సిపల్ చైర్మెన్ సైదిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మెన్,పంకజ్ యాదవ్, జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి, వివిధ వార్డుల కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీయించారు

- సీఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క



నవతెలంగాణ- కేతపల్లి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్‌తో ధనిక రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ఐదు లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారని కాంగ్రెస్ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మండలంలోని ఇనుపాముల, కేతపల్లి, ఉప్పలపాడు భాగ్యనగర్ గ్రామాల్లో మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన వాగ్దానంలు నెరవేర్చకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలనతో దొరల ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు. నీళ్ల నిధులు నియామకాల పేరుతో ప్రజలని మోసం చేశారని చెప్పారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. రైతులకు రుణమాఫీ ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేదాసు వెంకయ్య నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ ,కేతపల్లి ఎంపీపీ పెరుమల శేఖర్ ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ పీఏసీఎస్ చైర్మెన్ బోల వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు జటంగి వెంకట నరసయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ సాగిస్తున్న దమనకాండను ఖండించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

త్రిపుర రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం సీపీఐ(ఎం) కార్యకర్తలు, నాయకులపై సాగిస్తున్న దమనకాండను అన్ని వర్గాలు ప్రజలు ఖండించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నాగారపు పాండు,తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డిలు కోరారు.మంగళవారం పట్టణకేంద్రంలో అఖిల భారత కిసాన్ సభ పిలుపుమేరకు పట్టణ, మండల తెలంగాణ రైతు సంఘం, ప్రజా సంఘాలు,పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ,నిరసన నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ త్రిపుర రాష్ట్రంలో బీజేపీ రెండవసారి అధికారంలోకి రాగానే దాడులను ఉధృతం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు.వందలాదిమంది కార్యకర్తలను హత్య చేయడం, వేలాదిగృహాలను దహనం చేయడం జరుగుతుందన్నారు.అక్కడి ప్రజలు,పార్టీ ఎంత మొత్తుకున్నా ప్రధాని మోడీలో చలనం లేదన్నారు.దేశంలో సమైక్య స్ఫూర్తిని దెబ్బతీస్తూ,రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారన్నారు.దేశంలో ఆర్ఎస్ఎస్,బీజేపీ మతరాజకీయాలకు పాల్పడుతున్నాన్నారు.రానున్న ఎన్నికల్లో బీజేపీని అన్ని పార్టీలు ఏకమై ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలుదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్, ప్రజాసంఘాల నాయకులు తుమ్మకొమ్మయోన,రేపాకుల మురళీకృష్ణ, ఇందిరాల త్రివేణి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, పాశంవీరబాబు,చిన్నం వీరమల్లు, పాశం వెంకటనారాయణ, గనపవరపు శ్రీను, శీలం సాంబయ్య ,రేపాకుల వీరస్వామి, పంగా వెంకట్, కృష్ణ, మీగడ రాములు, చింతకుంట్ల వీరయ్య, వెంకటయ్య, సైదా, కాశిం, గోపరాజు ,బాల సైదులు, అవుల సైదులు, గోపి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవల పట్ల అవగాహన పెంచుకోవాలి

- కలెక్టర్ పమేలా సత్పతి



నవతెలంగాణ -భువనగిరిరూరల్

చదువుతోపాటు సామాజిక సేవల పట్ల అవగాహన పెంచుకోవాలని కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. మంగళవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతిలో పదికి పది జీపీఏ మార్కులు సాధించిన 39 మంది విద్యార్థులను (ఇందులో 17 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, 22 మంది ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉన్నారు) జిల్లా కలెక్టర్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అభినందిస్తూ మెమెంటోలు, సర్టిఫికెట్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మెన్ లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ చైర్మెన్ బాలాజీ, డైరెక్టర్లు అంజయ్య, హమీద్, రాంబాయి, శ్రీనివాస రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ సభ్యులు మశ్చేందర్ పాల్గొన్నారు.


సీఎల్పీ నేత భట్టితో రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భేటీ

- నేడు సూర్యాపేట నియోజకవర్గంలోకి ప్రవేశించనున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర



నవతెలంగాణ-సూర్యాపేట

సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు.నకిరేకల్ నియోజకవర్గ కేంద్రమైన జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన పాదయాత్ర శిబిరం వద్ద భట్టిని అయన కలిశారు.బుధవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా వెదిరేవారిగూడెంలో భట్టి విక్రమార్క పాదయాత్రతో అడుగుపెట్టనున్నారు.ఈనెల 21, 22, 23 తేదీల్లో సూర్యాపేట జిల్లాలో పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర కొనసాగనుంది.22న సూర్యాపేట పట్టణంలో కార్నర్ మీటింగ్ ఉండనుంది.మూడు రోజులపాటు సూర్యాపేటలో జరిగే పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఏర్పాట్లు కార్నర్ మీటింగ్ విజయవంతం కోసం వీరి మధ్య చర్చ జరిగింది.పాదయాత్రను విజయవంతం చేయడానికి క్యాడర్‌ను ఇప్పటికే సన్నాహకం చేశామని అక్కడ చేస్తున్న ఏర్పాట్ల గురించి దామోదర్‌రెడ్డి సీఎల్పీ నేత భట్టికి వివరించారు.సూర్యాపేట నియోజకవర్గంలో పాదయాత్ర విజయవంతం కోసం దామోదర్‌రెడ్డికి భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు.



పంట రుణాలను మాఫీ చేయాలి

నవతెలంగాణ-మునగాల

రూ. లక్ష లోపు ఉన్న బ్యాంకు రుణాలను వెంటనే మాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.మంగళవారం రైతుసంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు దర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణాలను మాఫీ చేసి కొత్తరుణాలివ్వాలని కోరారు.2018 అసెంబ్లీ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.లక్షలోపు ఉన్న పంట రుణాలను మొత్తం మాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు మాఫీ చేయలేదని విమర్శించారు..ఇప్పటికైనా బీఆర్ఎస్ ప్రభుత్వం బ్యాంకు రుణాలను మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి, మండల కమిటీ అధ్యక్షులు చందా చంద్రయ్య, కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ స్వరాజ్యం, మల్లారెడ్డి, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వినోద్, శ్రీనివాస్‌రెడ్డి, గొల్లపూడి కనకయ్య, సైదులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
బుధవారం 21 జూన్ 2023



డిండి నుండి ప్రతాప్‌నగర్ బస్సును పునర్ ప్రారంభించాలని వినతి

నవతెలంగాణ-డిండి

దేవరకొండ నుండి డిండికి గోనబోయినపల్లి, ప్రతాప్ నగర్ గ్రామాల ద్వారా గతంలో నడుస్తున్న బస్సును పునర్ ప్రారంభించాలని ప్రతాప్‌నగర్ సర్పంచ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీతిరుపతి నాయక్ మంగళవారం దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. దేవరకొండ నుండి డిండికి గోనబోయినపల్లి, ప్రతాప్ నగర్ గ్రామాల ద్వారా గతంలో



బస్సు నడుస్తున్నందున విద్యార్థులకు ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉండేదన్నారు. ఈ బస్సును రద్దు చేయడం వల్ల వేరే ప్రయాణ సౌకర్యం లేనందున స్కూల్ విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి డిండి - ప్రతాప్‌నగర్ బస్సును పునర్‌ప్రారంభించాలని కోరారు. డిపో మేనేజర్ స్పందిస్తూ బుధవారం నుండి ఈ గ్రామలకు బస్సు సౌకర్యం కల్పస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో పులిజాల శ్రీనివాస్, రామకృష్ణ, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

క్రికెట్ 2 డే లీగ్స్ మ్యాచ్‌లో ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే 2 డే లీక్స్ మ్యాచ్ లో మిర్యాలగూడ క్రీడాకారుడు ప్రతిభ కనబరిచారు. అండర్ 25 క్రికెట్ పోటీల్లో పట్టణానికి చెందిన మొహమ్మద్ ముజాహిద్ ఇటీవల జరిగిన టుడే మ్యాచ్లో నల్గొండ జిల్లా జట్టు తరపున ఆడి ప్రత్యర్థి నిజం కాలేజీ జట్టుపై 148 పరుగులు చేసి నాట్ అవుట్ గా నిలిచారు. సోమవారం జరిగిన మ్యాచ్లో ఉస్మానియా యూనివర్సిటీ జట్టు ఏడు వికెట్లు తీసి ఆల్ అవుట్ చేసి ఒక్కరోజులోనే ఆట ముగించేశాడు.



మొత్తం 12 మ్యాచ్లో రెండు మ్యాచ్లు ఆడి ప్రతిభ కనబరిచారు. మిగిలిన 10 మ్యాచ్లో కూడా ప్రతిభ కనబరిస్తానని మహమ్మద్ ముజాహిద్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారుడిని కోచ్ లు శివశంకర్, మాజిద్ తో పాటు తోటి క్రీడాకారులు అభినందించారు.

ఆరె కులాన్ని బీసీ పథకంలో చేర్చాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఆర్థికంగా వెనకబడిన ఆరె కులాన్ని బీసీ లక్ష రూపాయల పథకంలో చేర్చాలని ఆరెకుల సంఘం జిల్లా అధ్యక్షులు కంటాల సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలలో 15 కులాలకు చెందిన పేద, మధ్యతరగతి ప్రజలకి ఆర్థిక చేయూతనిచ్చే ఉద్దేశంతో లక్ష రూపాయల పథకాన్ని ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. కానీ ఆ జాబితాలో ఆరె కులం లేక పోవడం విచారించ దగిన విషయమని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన అర్హతలు ఉన్న ఆరె కులాన్ని బీసీ లక్ష రూపాయల పథకంలో చేర్చాలని కోరారు. సంవత్సర కుటుంబ ఆదాయం గ్రామాల్లో అయితే 1,50000 వేలు పట్టణ ప్రాంతాల్లో అయితే రెండు లక్షల వరకు ఉన్న ఆరె కులస్థులు ఎక్కువమంది ఉన్నారని పేర్కొన్నారు. ఆరె వాళ్ళు అక్షరాస్యతలో రాష్ట్ర సగటు కంటే తక్కువ, ఆరె కులస్థుల పనిగంటలు రాష్ట్ర సగటు కంటే ఎక్కువ, తలసరి ఆదాయం రాష్ట్ర సగటు కంటే తక్కువ, ప్రభుత్వ ఉద్యోగాల్లో నామమాత్రపు వాటా, రాష్ట్ర సగటు కంటే తక్కువ భూమి కలిగి ఎక్కువ జనాభా వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారని తెలిపారు.



రూ.లక్షలోపు పంటరుణాలను వడ్డీతో సహా మాఫీ చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష లోపు పంట రుణాన్ని తక్షణమే రైతులకు ఒకేసారి వడ్డీతో సహా మొత్తం మాఫీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొర్రా శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం తిరుమలగిరి స్థానిక తహసీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ ఇస్లావత్ పాండు నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ 2018 ఎన్నికల్లో రెండవసారి అధికారంలోకి వస్తే రైతులకు బ్యాంకులలో ఉన్న పంట రుణాలు లక్షలోపు ఏకకాలంలో మాఫీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. నాలుగున్నరేండ్లవుతున్నా నేటికీ రైతులందరికీ రుణమాఫీ చేయలేదన్నారు. ప్రభుత్వం మాఫీ చేస్తుందని ఆశతో అప్పులు చెల్లించకపోవడంతో బ్యాంకులలో ఉన్న రైతుల అప్పులు రెట్టింప య్యాయన్నారు. బ్యాంకు అధికారులు దృష్టిలో రైతులు మొండి బకాయిదారులుగా ఉన్నారని గుర్తు



చేశారు. మరోవైపు వ్యవసాయ పెట్టుబడి వడ్డీ వ్యాపారస్తుల వద్ద అధికవడ్డీలు తెచ్చి అప్పులు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్, రమావత్ శ్రీను, కుర్ర రఘు, రమేష్, తావు,లి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యాదినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని, పూల్యతండా, ఊరబావితండా, నీమా నాయక్‌తండా, పొట్టివాని తండా, బసిరెడ్డిపల్లి, రామన్నగూడెం తండా, నాయినవాణికుంటతండా, రామన్న గూడెం, చింతపల్లితండా, పెద్దవూర ప్రాథమిక పాఠశాల, కొత్తగూడెం, తెప్పలమడుగు, బట్టుగూడెం, పెద్దగూడెం, చిన్నగూడెం, వెల్మగూడెం, పోతునూరు, ఉట్లపల్లి, పర్వేదుల, సుద్దబావితండా, కోమటి కుంటతండా, చలకుర్తి పాఠశాలల్లో జెండా ఎగురవేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి ఛైర్మెన్లు సర్పంచులు, అంగనివాడి టీచర్లు ప్రజలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానించిన బావోజీలు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో 45 దేవాలయాల అర్చకులకు, బావోజీలకు దూప దీప నైవేద్యం పథకం ద్వారా గౌరవ వేతనం మంజూరు చేసిన సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ను బావోజీలు మంగళవారం సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అర్చకులు, బావోజీలు, ఆలయ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బావోజీలు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా దశాబ్ది ఉత్సవాలు జరపొద్దు

నవతెలంగాణ-దేవరకొండ

విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా దశాబ్ది ఉత్సవాలు జరపడం ఏంటని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ప్రశ్నించారు. మంగళవారం పట్టణంలో జరిగిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాల ప్రారంభమైె న కూడా పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందలేదన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు అడ్డు అదుపు లేకుండా యాజమాన్యం వసూలు చేస్తుందన్నారు. ప్రయివేటు పాఠశాలలో పుస్తకాల దందా బంద్ కావాలన్నారు. రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ విద్యార్థులకు ఇంతవరకు కూడా పాఠ్యపుస్తకాలు అందనటువంటి పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికుల లేక సమస్యలతో స్వాగతం పలుకుతున్న పాఠశాలలలో విద్యార్థుల తమ యొక్క తరగతి గదులను పరిశుభ్రం చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్టంలోని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ,ఎంఈఓ, డీఈవో పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 01ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ చట్టం అమలు చేయాలని కోరారు. లేనియెడల ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బుడిగా వెంకటేష్, రమవత్ లక్ష్మణ్నాయక్, కొర్ర రాహుల్,దేవపావత్ చందు, మహమ్మద్ షాభాన్,పెరిక చింటు,కేతావత్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసి విద్యా దినోత్సవమా?

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ ను నిర్వీర్యం చేసి పేద పిల్లలకు విద్యను దూరం చేసి విద్యా దినోత్సవం నిర్వహించడం సిగ్గుచేటని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ విమర్శించారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థుల సంఖ్య కనుగుణంగా లేదన్నారు పాఠశాలలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు కొన్ని పాఠశాలల్లో స్వీపర్లు లేక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలను ఊడ్చుకునే పరిస్థితి ఉందన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేజీ టు పీజీ ఉచిత విద్య కనిపించని పరిస్థితి ఉందన్నారు. నకిరేకల్ పట్టణంలో డిగ్రీ కళాశాలకు పక్కా భవనం లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఒకే విడతలో రూ.లక్ష రుణమాఫీ చేయాలి

- రుణమాఫీ చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తాం.
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేసేందుకు ఒకే విడతలో లక్ష రూపాయల రుణమాఫీని చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగున్నరేండ్లు గడుస్తున్నా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీ భారమై తిప్పలతో అవస్థలు పడుతున్నారన్నారు . ప్రభుత్వం మాఫీ చేస్తానన్న డబ్బులు రైతు ఖాతాలో జమ చేయకపోవడంతో రైతులకు పంట రుణాలు ఇవ్వమని బ్యాంక్ అధికారులు తెలపడంతో రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చుకొని సాగు చేసుకునే పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు . ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా నేటికీ మాఫీ చేయాల్సి ఉన్న 75 శాతం రుణమాఫీ పై ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకో పోవడం దారుణమని అన్నారు . సాగు కోసం చేసిన అప్పు తీర్చేందుకు రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో పాటు వచ్చిన



పంటకు మద్ద ధర లేక రైతులు అప్పులపాలై ఆర్థికంగా నష్టపోయి రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను గుర్తించి వారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు . ఖరీఫ్ సాగుకు ఉపయోగపడేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్ సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు , మండల కమిటీ సభ్యులు యాసరాని శ్రీను , వేముల లింగస్వామి , యాట యాదయ్య , వడ్లమూడి హనుమయ్య , కొంక రాజయ్య , సాగర్ల మల్లేష్ , నారబోయిన నరసింహ , సింగపంగా గౌరయ్య , పి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ధరణి సమస్యలను పరిష్కరించాలని వినతి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాత రెవెన్యూ చట్టాలను నూతనంగా ఏర్పాటు చేసిన ధరణి వెబ్‌సైట్ ఆన్లైన్ ద్వారా పరిష్కారం చేస్తామని చెప్పిన ప్రభుత్వం ధరణి పేరుతో 20 రకాల సమస్యలను సరిచేయాలని రాష్ట్ర క్యాబినెట్ కమిటీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో వేసిన కమిటీ వాస్తవ తప్పులను గుర్తించిందని వీటిని సత్వరమే సరి చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు మంగళవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి వెబ్సైట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా ఉన్నాదని అన్నారు . ధరణి వెబ్ సైట్ అమల్లోకి వచ్చిన నుండి గ్రామాలలో భూమి ఎక్కువ ఉన్నవారికి తక్కువ , తక్కువ ఉన్నవారికి ఎక్కువ , ఏళ్ల క్రితమే అమ్ముకున్న వారికి మళ్లీ ఆన్లైన్లో భూమి ఉన్నట్లు ఎంట్రీ కావడం వంటి సమస్యలతో గ్రామాలలో రోజుకు ఎంతోమంది గొడవలు పడి కేసుల పాలవుతున్నారని తెలిపారు . ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ధరణి పేరుతో జరుగుతున్న 20 రకాల తప్పులను సరిచేసి రికార్డులలో మార్పు చేసి పెండింగ్లో ఉన్న రైతు పాసుపుస్తకాలు లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు సాగర్ల మల్లేష్ , మిర్యాల భరత్ , వరుకుప్పల ముత్యాలు , మండల కమిటీ సభ్యులు యాసరాని శ్రీను , వేముల లింగస్వామి , యాట యాదయ్య , వడ్లమూడి హనుమయ్య , కొంక రాజయ్య , నారబోయిన నరసింహ , సింగపంగా గౌరయ్య , పి పరమేష్ తదితరులున్నారు.

పల్లెప్రకృతివనం నిర్వహణలో కొరటికల్‌కు ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-మునుగోడు

రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలకు దీటుగా పల్లెల్లో పచ్చని పల్లెలుగా తీర్చిదిద్దాలని గొప్ప లక్ష్యంతో పల్లె ప్రకృతి వనం ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు నల్గొండ జిల్లా మునుగోడు మండలంలోని కొరటికల్ గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు శ్రీకారం చుట్టడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా అడవి శాఖ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన హరితోత్సవంలో కొరటికల్ గ్రామ సర్పంచ్ వల్లూరి పద్మ లింగయ్య , గ్రామ కార్యదర్శి టి.వెంకటేశ్వర్లుకు రాష్ట్ర అటవీ , దేవాలయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ , కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని పచ్చని వనంగా తీర్చిదిద్దేందుకు హరితహారం పథకంతో ప్రతి గ్రామంలో పల్లె పకృతి వనంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అలుముకున్నాయని అన్నారు . పకృతి వనం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కొరటికల్ గ్రామాన్ని ఉత్తమ అవార్డుకు ఎంపిక చేయడం గర్వకారణమన్నారు . ఉత్తమ అవార్డును అందుకున్న గ్రామ సర్పంచ్ , గ్రామ కార్యదర్శి ని గ్రామంలోని ప్రజలు అధికారులు , ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు . అవార్డు అందించిన వారిలో ఉప ముఖ్యమంత్రి , హోం శాఖ మంత్రివర్యులు మహమూద్ అలీ , టీఎస్ ఎఫ్ డి సి కార్పొరేషన్ చైర్మెన్ ఒంటెరు ప్రతాప్ రెడ్డి , రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మెన్ సాయిచంద్ అధికారులు , ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు

ఫిజికల్ డైరెక్టర్‌కు ఉత్తమ అధ్యాపక అవార్డు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు విద్యా దినోత్సవం సందర్భం నల్గొండ జిల్లా స్థాయిలో ఉత్తమ వ్యాయమ అధ్యాపకులుగా ఎన్జీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కడారి మల్లేష్ మంగళవారం ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే నోముల భగత్, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మెమెంటో అందుకున్నారు.





మునుగోడు రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యా దినోత్సవ వేడుకలు

- కార్పొరేట్‌కు దీటుగా నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం
- పది ఫలితాలలో మండల టాప్‌గా నిలిచిన రెసిడెన్షియల్ పాఠశాల
- మహాత్మాజ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ టి.నర్మద

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా ఫూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికలపాఠశాలలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ టి.నర్మద మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు . రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసిన నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, తదితర పేద విద్యార్థులకు విద్యావకాశాలు పెరిగాయని అన్నారు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అద్భుత విజయాలు సాధిస్తూ దేశంలోని ప్రముఖ యూనివర్సిటీ ల్లో సీట్లు సాధిస్తున్నారని, ముఖ్యంగా నీట్, ఐఐటీ విద్యా సంస్థల పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటుతున్నారని తెలిపారు . 2022 , 23 విద్య సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థి టెన్ బై టెన్ సాధించి మండల టాపర్ గా నిలిచిన విద్యార్థిని అభినందించారు ఆ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులు అత్యుత్తమైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు . పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న విద్యావకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు . ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు తదితరులు ఉన్నారు.

విద్యారంగంలో మొదటిస్థానం తెలంగాణ రాష్ట్రానిదే

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

విద్యారంగంలో మొదటి స్థానం తెలంగాణ రాష్ట్రానిధి అని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని హరిజనవాడలో మంగళవారం విద్యా దినోత్సవంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి వ్యవసాయ రంగం విద్యారంగం పారిశ్రామిక రంగం లో తెలంగాణ రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందని, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని 24 గంటల కరెంటును తెలంగాణ రాష్ట్రం ఇస్తుందన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అడవిదేవులపల్లి హరిజనవాడలోని 17 లక్షలా 21 వేలా664 రూపాయలతో మరమ్మతులు చేసి మండల పరిషత్ పాఠశాలను ప్రారంభించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భాస్కరరావు విద్యార్థినీ విద్యార్థులకు ఏర్పాటు చేసిన రాగిజావ తాగారు. విద్యార్థిని విద్యార్థులకు స్కూలు యూనిఫామ్‌లను అందజేశారు. అనంతరం మండల కేంద్రంలో గ్రంథాలయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, నల్లగొండ జిల్లా రైతు సమతి జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల చినరామయ్య, ఆర్డీవో చెన్నయ్య, ఎంఈఓ బాలాజీనాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బాబ్జాన్, బీఆర్ఎస్ నాయకులు సూర్యనాయక్, గురవయ్య, ముత్యాలు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శీను, మండల యువజన పార్టీ అధ్యక్షులు కుర్ర అశోక్, ఆయా గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

పెద్దవూర : తెలంగాణ గిరిజన గురుకుల పెద్దవూర శాశాల పెద్దవూరలో ఐఐటీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో గిరిజన ఆణిముత్యాలు మెరిశాయి. రమావత్ శివాజీ ఐఐటీఅడ్వాన్స్ ఫలితాలలో 196 వ ర్యాంకు, బానోతు పవన్‌నాయక్‌కు అలిండియా ఎస్టీ కేటగిరిలో 757వ ర్యాంకు రావడంతో మంగళవారం విద్యా దినోత్సవ సందర్భంగా గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మికాంత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రామచంద్రరావు చేతుల మీదగా కుటుంబ సభ్యులతో ప్రతిభా కనబరిచిన విద్యార్థులను ఘనసన్మానం చేసి మెమంటో అందజేశారు. ఈ టీచింగ్ స్టాఫ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా మండలంలోని పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు బానోతు సకృనాయక్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఎంఓఎంటి పనుల ప్రగతి,ఎఫ్ఎల్ఎన్ లో తరగతి వారి ప్రగతి,టిఎల్ఎం తయారీ ప్రదర్శన,విద్యార్థుల నమోదు శాతం పెరుగుదల,పాఠశాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు సేకరణ వంటి విషయాలలో ఎంపికైనందున నల్గొండ ఎంఎల్ కంచర్ల బూపాల్ రెడ్డి,సాగర్ ఎంఎల్ ఏ నోము భగత్,డిఈఓ బిక్ష పతి చెతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు దండ వీరారెడ్డి,ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు, దేవేందర్,జిల్లా ఉపాధ్యక్షులు,పాపిరెడ్డి మండల అసోసియేట్ అధ్యక్షులు,రూపారెడ్డిమహిళా కార్యదర్శి రాంబాయి,ఉపేంద్రమ్మ, జాన్‌రెడ్డి,గోవర్ధన్, నరేందర్ పాల్గొన్నారు.

దేవరకొండ : మన ఊరు మన బడి కార్యక్రమంతో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక మార్పులకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం పట్టణంలో వడ్డెర వాడ ప్రాథమిక పాఠశాలలో



వేములపల్లిలో...

మన ఊరు- మన బడి కార్యక్రమం ద్వారా రూ.7.90లక్షల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధిపనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్,పుస్తకాలును పంపిణీ చేశారు. అనంతరం దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మెన్ రహత్ అలీ, ఆర్డీఓ గోపిరాం,ఎంపీడీఓ శర్మ,ఎంఇఓ మాతృ నాయక్,కమిషనర్ వెంకటయ్య, ఏఈ లస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్ట రాములు, మూడవత్ జయప్రకాష్ నారాయణ, తౌఫిక్ ఖాద్రీ ,చిత్రం ప్రదీప్,ఇలియస్,బొడ్డుపల్లి కృష్ణ,ఆఫ్రోజ్,తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా ప్రభుత్వ విద్యార్థుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తెలంగాణ గిరిజన గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగావిద్య దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, ఆర్డీఓ గోపిరాం,ఎంపీడీఓ శర్మ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామల, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను,స్థానిక సర్పంచ్ వాడిత్య డిష్ల,ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్, మాచర్ల అంజయ్య, బొడ్డుపల్లి కృష్ణ,ఆఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా విద్యాదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వ నుంచి వచ్చినటువంటి పాఠ్యపుస్తకాలను, స్కూల్ యూనిఫాములను సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థులు లక్ష్యంతోటి చదివి తమ ప్రతిభను కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ భాగ్యమ్మ, వార్డు సభ్యులు జనార్దన్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీనయ్య, జనార్దన్‌రెడ్డి,కే లోక్యానాయక్, శ్రీపతిరెడ్డి, దేవకుమార్, చంద్రయ్య, కలమ్మ ,జగదీష్ ,అక్కిరెడ్డి, నాగేంద్రమ్మ సరస్వతి, నీరజ పాల్గొన్నారు.


వేములపల్లి: కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యానందిస్తున్నట్లు మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర రావు అన్నారు. మండలంలో 'మన ఊరు- మనబడి' లో భాగంగా శెట్టి పాలెం గ్రామంలో 8 లక్షల 47 వేల రూపాయలతో, రావులపెంట గ్రామంలో 12 లక్షల 45 వేల రూపాయలతో మరమ్మత్తులు చేపట్టిన తరగతి గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ ఒడ్డి, ఆర్డీవో చెన్నయ్య, ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ వెంకటయ్య, ఎంపీడీవో అజ్మీరా దేవిక, రైతు సంఘం మాజీ అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎంఈఓ బాలాజీ నాయక్, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన,పీఏసీఎస్ చైర్మెన్ నక్క శేఖర్, ఎంపీటీసీ పల్ల వీరయ్య, సర్పంచులు మజ్జిగ పద్మ సుధాకర్‌రెడ్డి, దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, చెరుకుపల్లి కృష్ణవేణి సుమన్, నాయకులు కట్ట మల్లేష్ గౌడ్, గౌరు శ్రీనివాస్, కాట్రగడ్డ గోపాల్ రావు, రేగూరి రాము, తరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో తెలంగాణ విద్య దినోత్సవ ఘనంగా నిర్వహించారు . విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు నేతృత్వంలో ఉదయం జాతీయ జెండా ను ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం సమావేశ మందిరంలో విద్యార్థులకు వ్యాసరచన వకృత్వం పాటల పోటీలు ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం దేశ చరిత్రలో తలమానికమైనదని కీర్తించారు. స్వరాష్ట్ర సాధనలో విద్యార్థులు విశ్వవిద్యాలయాల పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. . ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి ఆచార్య అల్వాల రవి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆకుల రవి, ఆచార్య అన్నపూర్ణ, ఆచార్య రేఖ, ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ మిరియాల రమేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి, స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ ఉపేందర్ రెడ్డి, డాక్టర్ జ్యోతి,, డా కళ్యాణి , డాక్టర్ లక్ష్మి ప్రభ, డాక్టర్ ప్రేమ్ సాగర్, డాక్టర్ వెంకట రమణారెడ్డి, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కేతెపల్లి: ప్రభుత్వ బడుల బలోపేతానికి అధిక నిధులిచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కార్ ది అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారంవిద్యా దినోత్సవం సందర్భంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగ్లా మండలంలోని గుడివాడ ప్రాథమిక పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత పాలకులు ఎవ్వరు విద్యా వ్యవస్థను పట్టించుకోలేదని, కానీ నేడు సీఎం కేసీఆర్ పాలనలో పండుగలా విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి గ్రామ సర్పంచి కట్ట శ్రవణ్ కుమార్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ,నాయకులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లిలో...

అనుదినం జనస్వరం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
బుధవారం 21 జూన్ 2023



చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సర్వేనెంబర్ 529, 541, 542లలోని ప్రభుత్వ స్థలాలను తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న వీఆర్ఏలు,గ్రామ సేవకులు, ఆర్డీఓ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఆక్రమించుకోవడం అన్యాయమని పట్టణానికి చెందిన మోయిన్ దొంతగాని జగన్, వేముల నాగరాజు మంగళవారం తహసీల్దార్‌కు, ఆర్డీఓ కార్యాలయంలో ఇన్‌చార్జి ప్రకాష్‌కు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ స్థలాలను రక్షించాల్సిన అధికారులే ఆక్రమించుకోవడం, కొంతమందికి విక్రయించడం అన్యాయమన్నారు. దీనిపై విచారణ జరిపి అర్హులకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎండి తదితరులు పాల్గొన్నారు.

జేఈఈలో ప్రతిభ చూపిన మండల వాసి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ఇటీవల విడుదలైన జేఈఈ ఫలితాల్లో మండలంలోని మహ్మదాపురం గ్రామ ఆవాసం నూర్జహాన్‌పేటకు చెందిన పానుగోతు సాయిచరణ్ రాష్ట్రవ్యాప్తంగా 24వ ర్యాంక్‌తో దేశవ్యాప్తంగా 3038 ర్యాంక్‌తో ప్రతిభ చూపించారు.దీంతో గ్రామపెద్దలు సాయిచరణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

తుంగతుర్తి ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

జూన్ 26న తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే తుంగతుర్తి ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.తుంగతుర్తి ప్రగతి నివేదన సభకు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ కల్వకుంట్ల తారక రామారావు,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఎమ్మెల్యేలు,జెడ్పీచైర్మెన్లు,జిల్లా అధ్యక్షులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ స్నేహలత, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, నాయకులు మామిడి సర్వయ్య, దూపటి రవీందర్ పాల్గొన్నారు.



రూ.లక్ష లోపు రుణాలు మాఫీ చేయాలి

నవతెలంగాణ-మఠంపల్లి

ఎన్నికల్లో సీఎం కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని గిరిజనసంఘం రాష్ట్ర నాయకుడు భూక్యా పాండునాయక్ అన్నారు.ఈవిషయమై మంగళవారం తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సుజిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 15రోజులలో రూ.లక్ష రుణమాఫీ చేయని పక్షంలో జిల్లావ్యాప్తంగా,మండలవ్యాప్తంగా రాస్తారోకోలు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.అనంతరం త్రిపురలో బీజేపీ సాగిస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా నిరసనతెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల నాయకులు మాలోతు బాలునాయక్, ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, కె.వెంకట్‌రెడ్డి, భూక్యాసంబయ్య, కుడిచెట్టి రాము, కంటుకోటయ్య, ప్రమోద్, మూరానాయక్, బానోతు కోటియా, ఆర్.వినోద్, సైదా, మాలతి,రవి తదితరులు పాల్గొన్నారు.



ఎస్సారెస్పీ కాలువ నీటిని వెంటనే విడుదల చేయాలి

నాగారం: ఎస్సారెస్పీ కాలువ నీటిని వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియంకుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం మండలకేంద్రంలో ఆయన స్థానికంగా మాట్లాడారు.రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి నాలుగున్నరేండ్లు గడిచినా నేటికీ రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు.పంట నష్టపరిహారం కింద ప్రకటించిన రూ.10వేలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని సూచించారు.లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల నాయకులు గుడిపూడి వెంకటేశ్వర్లు,తంగెళ్లపల్లి వెంకన్న, యాదమ్మ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



మట్టా శ్రీహరిరెడ్డి మృతి కుటుంబానికి తీరని లోటు

నవతెలంగాణ-కోదాడరూరల్

మట్టా శ్రీహరిరెడ్డి మృతి కుటుంబానికి తీరని లోటని బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలపరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మట్టా కృష్ణారెడ్డి కుమారుడు మట్టా శ్రీహరిరెడ్డి అకాల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.శ్రీహరిరెడ్డి పార్థివదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కొడుకును కోల్పోయి విషాదంలో ఉన్న కృష్ణారెడ్డి పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు, ప్రముఖ వ్యాపారవేత్త చక్కరచిన్నపరెడ్డి,డీసీసీబీ మాజీ అధ్యక్షులు ముత్తవరపు పాండురంగారావు, చిలుకూరు జెడ్పీటీసీ పోలిశెట్టి శిరీషనాగేంద్రబాబు, కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, నారాయణపురం సింగిల్ విండో మాజీ చైర్మెన్ పల్లా రాంరెడ్డి, మోహన్‌రావు, మాజీ సర్పంచ్ అలివేలు మంగమ్మ, పులిరాజా , బీఆర్ఎస్ నాయకులు షేక్ హసన్‌అలీ, ఉత్తరపునాగరాజు, దొంగరిబాబు, వీరారెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ దమనకాండన పట్ల నిరసన

నవతెలంగాణ-నూతనకల్

త్రిపుర రాష్ట్రంలో ప్రజాతంత్రవాదులపై బీజేపీ చేసిన దమనఖండనను నిరసిస్తూ మంగళవారం మండలకేంద్రంలో రైతుసంఘం ఆధ్వర్యంలో(ఏఐకేఎస్) ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుల కందాల శంకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో బీజేపీ మతోన్మాదశక్తితో అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజాతంతావాదులు,మేధావులు ఖండించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలకార్యదర్శి కూసుసైదులు,నాయకులు బత్తుల జనార్దన్, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, అలిపురం శ్రీనివాస్‌రెడ్డి,సామ దామోదర్‌రెడ్డి, సామవెంకట్‌రెడ్డి, బాలగాని సోమయ్య,బోనగిరి లింగయ్య, తొట్ల శేఖర్, అనిల్‌రెడ్డి,ఎల్లావుల లింగయ్య ఇతరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



తిరుమలగిరి: తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.నూతనంగా పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వెలిశాల గ్రామ సర్పంచ్ ఆకుల వీరయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, నాయకులు దూపటి రవీందర్ పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యకు దీటుగా గురుకుల పాఠశాల విద్య



●ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

కార్పొరేట్ విద్యకు దీటుగా గురుకుల పాఠశాల విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డు రాంపురంలో గల మహాత్మాజ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవ వేడుకలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం నిర్వహించిన ఎన్‌సీసీ బాలురు తమ పరేడ్‌తో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన విద్యా వేడుకలో పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం గురుకుల పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిని విద్యార్థికి ప్రతి విద్యా సంవత్సరానికి ఒక లక్ష యాభై వేలు చొప్పున ఖర్చు పెడుతుందన్నారు.నాణ్యమైన విద్యను ఆంగ్ల మధ్యమంలో అందిస్తూ కార్పొరేట్ విద్యార్థులతో పోటీపడి అత్యున్నత శిఖరాలను అందుకునేలా తీర్చిదిద్దుతున్న విద్యావిధానం కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు,వైస్‌చైర్మెన్ చల్లా శ్రీలతరెడ్డి,నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, వైస్‌ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ ఎంపీడీవో శంకరయ్య, ఎంఈఓ ఛత్రునాయక్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటప్పయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి,సురేష్‌బాబు, రమేష్‌బాబు, అనంత శ్రీనివాస్‌గౌడ్,చిత్తలూరిసైదులు, అన్నపురెడ్డి నారాయణరెడ్డి, పోకబత్తిని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



శిథిలావస్థ నుంచి ఆధునీకత వైపు ప్రభుత్వ బడులు

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడరూరల్: శిథిలావస్థ నుంచి ఆధునికత వైపు ప్రభుత్వ బడులు పరుగులు తీస్తున్నాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి, విద్యా దినోత్సవ సంబురాల్లో ఉపాధ్యాయులతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొని, గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న విద్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతి బాటలో ముందుకు సాగుతున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ, కొత్తగా గురుకుల పాఠశాలలను నెలకొల్పుతూ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, విద్యాశాఖాధికారి సలీంషరీఫ్, ఎంపీపీచింత కవితరెడ్డి, చుండూరి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయసంఘాల నాయకులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా బీసీసీబీ డైరెక్టర్ గుడిపాటిసైదులు అన్నారు.దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమికపాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు,పాఠ్యపుస్తకాలు, రాగిజావ పంపిణీ చేసి మాట్లాడారు.ఈ మేరకు గడచిన పదేండ్లలో విద్యారంగంలో సాధించిన విజయాలను వివరించారు.ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి పీజీ కళాశాల వరకు అన్ని విద్యాసంస్థల్లో పండుగ వాతావరణం నెలకొన్నదన్నారు.మన ఊరు- మనబడి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ఎన్నో పాఠశాలలకు సకల సౌకర్యాలు కల్పించామన్నారు.రాష్ట్రంలో దాదాపు పదివేల గ్రంథాలయాలు, 1600 డిజిటల్ తరగతిగదులను ప్రారంభించామని తెలిపారు.అదేవిధంగా విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, టీచర్లకు ట్యాబ్స్ పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వెలుగు రమేష్, ప్రముఖ విద్యావేత్త గుండగాని రాములుగౌడ్, గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్,దేవాలయ కమిటీ చైర్మెన్ ముత్యాల వెంకన్న, ఉపాధ్యాయినులు శ్రీలత,ఉపదేశ, సీఆర్పీ సరిత, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ఎస్ :మండలంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జెల్లా వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.గ్రామ సర్పంచ్ తంగేళ్ల వీరారెడ్డి, ఎంఈఓ ధారాసింగ్ పాఠశాలలో డిజిటల్ క్లాసులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఈఓ ధారాసింగ్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని దేశానికి మన రాష్ట్రానికి సేవలు అందించాలని కొనియాడారు.సర్పంచ్ మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి భావిభారత పౌరులని కొనియాడారు.పాఠశాల ప్రిన్సిపాల్ జెల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలలో అందిస్తున్న వసతుల గురించితెలియజేశారు.పాఠశాలలో జీపీఏ 9.5 సాధించిన విద్యార్థులను సన్మానించారు.పిల్లలకు నోట్‌బుక్స్,డ్రెస్సులు,టెక్స్ట్ బుక్స్ అందజేశారు. పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్, సాంగ్స్ కాంపిటీషన్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సీహెచ్.రమేష్, ఆర్.వెంకన్న, డి.శిల్పారాణి, కే.శ్రీనివాస్, పాండవుల భిక్షపతి,ఎం.సైదులు, ప్రసన్న, కవిత, ఆలీబాబా,చక్రపాణి, సుదర్శన్, జె.సైదులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్:సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్య అందుతుందని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల తెలంగాణ విద్యా దినోత్సవం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అనంతరం రాగిజావ, అల్పాహార, డిజిటల్ బోర్డులు, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు.గతేడాది పదవ తరగతి ఫలితాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు బోళ్లక సౌజన్య, భూక్యా నందినిని సన్మానించారు.విద్యా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకన్న మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మండలపరిధిలోని లింగాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సీహెచ్.రాములు ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. గత సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులు చలిగంటి యూనికే, రణపంగ శాన్విత బాలశ్రీ, మామిడి హైయతి, మామిడి భవ్యశ్రీలను తల్లిదండ్రులు చలిగంటి స్వప్న పుల్లయ్యలను, రణపంగ పద్మ వెంకటేశ్వర్లులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి వెంకన్న, ఎస్ఎంసీ చైర్మెన్ రణపంగ నరసయ్య, ఉపాధ్యాయులు జ్యోతిర్మయి సుదర్శన్, శ్రీనివాసరెడ్డి, గోవింద్, పంచాయితీ కార్యదర్శి ధరావత్ రమేష్‌నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల పాల్గొన్నారు.

హుజూర్‌గగర్:పట్టణంలోని పభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ తెలంగాణ విద్యా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పుస్తకాలు, యూనిఫామ్,పెన్నులు పంపిణీ చేశారు.



చివ్వెంల :విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎంపీపీ ధరావత్ కుమారిబాబు నాయక్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎంపీపీ కుమారి రాగిజావను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు, ఎంపీడీఓ లక్ష్మీ, మండలవిద్యాధికారి గోపాలరావు, సర్పంచ్ జూలకంటి సుధాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కళారాణి,తీకుల్లసాయిరెడ్డి,బీఆర్ఎస్ నాయకులు గోవిందరెడ్డి, బాబునాయక్ పాల్గొన్నారు.



నాగారం: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం అందించాలని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. మంగళవారం నాగారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు రాగి జావ,ఉచిత దుస్తులు,పాఠ్యపుస్తకాలను అందజేశారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్,బీఆర్ఎస్ మండల నాయకులు చిప్పలపల్లి సోమయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య,ఎస్ఎంసీ చైర్మెన్ నవనీత,మల్లేష్,ఉపాధ్యాయులు వెంకటమల్లు,గ్రామస్తులు సోమయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-పాలకవీడు

మండలకేంద్రంలో టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్‌వీ.సుబ్బారావు ఆధ్వర్యంలో జాన్‌పహాడ్ దర్గాలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్ మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం వారి సమస్యల కోసం ఆలోచించే నాయకుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ నర్సింహారావు, బానవత్ సైదానాయక్,రామారావు,అందే రాజు, బుడిగె సైదులు,శ్రీకాంత్,శేషు, కూరపాటి శ్రీనివాస్, పేరూరినాగయ్య, సైదారావు,దావీద్, మస్తాన్,తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల :నేరేడుచర్ల పట్టణంలోని నల్గొండ ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి పంచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తాళ్ల రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్ నూకల సుగుణ, పీఏసీఎస్ డైరెక్టర్ చిన్నరామకృష్ణారెడ్డి, ఎండీ ముస్తఫా, ఇంజమూరు శ్రీకాంత్, గురువయ్య, వి.లింగయ్య, అజీత్‌రెడ్డి, రామ్‌కుమార్, వెంకన్న, జీ.సతీష్, అంజయ్య, రోషన్, పున్నయ్య, కనకయ్య బాబు, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్: స్థానిక ఎన్నెస్పీ క్యాంపు ప్రాథమిక పాఠశాలలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కేక్ కట్ చేసిస్వీట్లు పంపిణీ చేశారు.విద్యార్థులకు నోట్‌బుక్స్, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ ఎరగాని నాగన్న గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కు మార్, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, బాచి మంచి గిరిబాబు, కౌన్సిలర్ తేజావత్ రాజానాయక్, జక్కులమల్లయ్య, గొట్టేముక్కుల రాములు, కోలపూడి యోహాన్, పోతనబోయిన రామ్మూర్తి, పోతుల జ్ఞానయ్య, అంజనపల్లి సుదర్శన్, సంక్రాంతి కోటేశ్వరరావు, కోల మట్టయ్య, బంటు సైదులు, చింతకాయల రాము, రేడపంగు రాము, కస్తాల సైదులు, ఎస్‌కె.ఉద్దండు, ఎస్‌కె.ఫరీద్,గద్దం అంజయ్య కుక్కడపు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో బీసీ గురుకులాన్ని కడుతున్నాం



●ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-పాలకవీడు

తెలంగాణ ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందనడానికి మన ఊరు-మనబడి కార్యక్రమం నిదర్శనమని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి స్పష్టం చేశారు.మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో 22 లక్షల రూపాయలతో పనులు పూర్తి చేసుకున్న ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన ప్రారంభించారు.త్వరలో మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో బీసీగురుకులాన్ని కట్టబోతున్నట్లు తెలిపారు.ప్రయివేట్ విద్యావ్యవస్థ కన్నా దీటుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు సర్కారు బడుల్లో ఉన్నారని తెలిపారు.ఇంగ్లీష్ మీడియం అందుబాటులోకి వచ్చిందన్నారు.ప్రజలు తమ పిల్లలను విరివిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మౌలికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తుందన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 26 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి ఉంటే, నేడు స్వరాష్ట్రంలో 60 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని కేసీఆర్ ప్రభుత్వం సాధించిందన్నారు.ఇంటి నిర్మాణం చేసుకునే పేదలకు త్వరలోనే ప్రభుత్వం రూ.3లక్షలు ఇస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భోగాల వీరారెడ్డి, ఎంపీపీ గోపాల్‌నాయక్, సర్పంచులఫోరం అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, ఉపసర్పంచ్ అందెవెంకటయ్య, ఎంఈఓ శత్రునాయక్, ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి శ్రీనివాస్, అందె వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, పీఏసీఎస్‌చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో వెంకటాచారి, నాయకులు తీగలవెంకటరెడ్డి, పసుపులేటి సైదులు, కొండలు, మల్లెపల్లి కోటయ్య, మునగాల సైదిరెడ్డి, వడ్డే సైదయ్యలక్ష్మీనారాయణ, భూక్యారవినాయక్ పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థకు ఏమి చేశారని సంబురాలు



తుంగతుర్తి :సీఎం కేసీఆర్ ప్రభుత్వ విద్యారంగం పట్ల సవతి తల్లి ప్రేమ,కార్పొరేట్ విద్యారంగంపై కన్నతల్లి ప్రేమ చూపిస్తున్నారని ఎస్ఎఫ్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు కొండ నాగరాజు ఆరోపించారు.మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఏమి సాధించారని సంబురాలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు? 2014లో రాష్ట్రం ఏర్పడే నాటికే హేతుబద్ధీకరణ పేరుతో 12 వేల పాఠశాలను మూసివేసారని,25 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల కొరతతో ప్రభుత్వ విద్యారంగం అస్తవ్యస్తంగా మారిందని తెలిపారు.విద్యారంగానికి సరిపడా నిధులు లేక ప్రభుత్వ విద్యాసంస్థలు శిథిలావస్థకు చేరాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో మంచినీరు, టాయిలెట్స్,స్కావెంజర్స్ వంటి సమస్య తీవ్రంగా ఉందన్నారు.ప్రభుత్వాస్పత్రి వసతి గృహాల్లో నిధులు సరిగా కేటాయించకపోవడం వలన నాణ్యత లేని ఆహారం,మెనూ అమలు చేయడం లేదన్నారు.రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తే, గత విద్యా సంవత్సరం కేవలం విద్యారంగానికి 10.8 శాతం మాత్రమే నిధులు కేటాయించారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు యూనివర్సిటీలలో టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం చాలా బాధాకరమన్నారు.



బాదె రాముకు విప్లవజోహార్లు

కోదాడరూరల్: పట్టణంలోని లాల్‌బంగ్లాలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కోదాడ డివిజన్ పార్టీ కార్యదర్శి బాదె రాము 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళవారం పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి మాట్లాడుతూ ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తుచేస్తూ పేద దళిత కుటుంబంలో జన్మించారన్నారు.దోపిడీ, పీడన, అసమానతలు లేని రాజ్యంకై పీడిత ప్రజల పక్షాన జరిగే పోరాటాలలో అగ్ర భాగాన నిలిచి ఈ ప్రాంతంలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించారన్నారు.అనేక నిర్బంధాలను తట్టుకొని విప్లవోద్యమంలో కొనసాగిన వ్యక్తి అని కొనియాడారు. వివిధ ప్రజాసంఘాలలో నాయకుడిగా పనిచేసి ప్రజల సమస్యలపై వారిని సంఘటితపరిచి నిత్యం కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి వి .నర్సింహారావు, కొండలు, సైదులు, నర్సింహారావు, నాగేశ్వర్‌రావు, సాలమ్మ, సలీం, ప్రతాప్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ



ఆత్మకూరుఎస్ : గర్భిణులకు ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నూతనంగా న్యూట్రిషన్ కిట్స్‌ను డిప్యూటీ డీఎంహెచ్ఎం హర్షవర్ధన్ మంగళవారం మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ ఆరోగ్యవంతంగా ఉండడం కోసమే ఈ కిట్స్ ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాజ్‌కుమార్ డాక్టర్ మౌనిక,సీహెచ్ఓ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ రంగమ్మ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మబ్బులన్నీ కమ్ముకునే...



ఉన్నటువంటి ఒక్కసారి మంగళవారం సాయంత్రం వేళ మబ్బులన్నీ కమ్ముకున్నాయి.. కుండపోతగా వానకురుస్తుందేమో అన్నంతగా మేఘాలన్నీ దట్టంగా అలుముకున్నాయి. ఈ దృశ్యం యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం సమీపంలో కనిపించింది.

నవ తెలంగాణ రిపోర్టర్ అనిల్, బొమ్మలరామారం

ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

● ఏఐఆర్ టీడబ్ల్యూఎఫ్ కేంద్ర కమిటీ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ- భువనగిరి



ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎండి.పాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలను వారి వారి గమ్యస్థానాలకు చేరవేస్తూ,ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్న ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు,అసంఘటిత రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని సంతకాల సేకరణ , ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వడం, జాతా కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. కేంద్రం ప్రభుత్వం తెచ్చిన నూతన మోటారు వాహన చట్టం-2019 రవాణా కార్మికులకు నష్టం చేస్తుందని దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గ్యార సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు దేవయ్య , జిల్లా కమిటీ సభ్యులు స్వామి,కృష్ణ,బాలరాజు, గోద్దేటి యాదగిరి నాయకులు బాబు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

●డీసీసీ జిల్లా కుంభ అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి బోనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని డీసీసీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో పలు వార్డులలో సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న 11 కుటుంబాలను పరామర్శించి వారికి తగిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం టూరిజం పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు పరచకుండా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఎలక్షన్ల దృష్టితో ప్రచార కార్యక్రమాన్ని చేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి దశాబ్ది ఉత్సవాలు చేసే హక్కు లేదన్నారు. శ్రీ మిత్ర సాయి సౌధ వెంచర్ లోని 7032 గజాల మున్సిపల్ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దుచేసి తిరిగి మున్సిపాలిటీ భూమి రిజిస్ట్రేషన్ చేయడంలో కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితమే అని అన్నారు. భూమి అక్రమ రిజిస్ట్రేషన్లు పోచంపల్లి మున్సిపల్ పాలకవర్గం, ప్రజా ప్రతినిధులు, అధికారులు కోట్ల రూపాయల విలువచేసే భూములను అక్రమంగా కాజేశారన్నారు . ఇప్పటికైనా భూ కబ్జా జరగకుండా మున్సిపల్ భూమిని అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

వెలుపల్లి మదర్ డెయిరీ చైర్మెన్‌గా మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ -తుర్కపల్లి



తుర్కపల్లి మండలం వెలుపల్లి గ్రామం మదర్ డెయిరీ సంఘం చైర్మెన్ ఎన్నికలు మంగళవారం జరుగగా, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నికయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఏకగ్రీవంగా ఎన్నుకుందుకు పాల ఉత్పత్తి దారులకు కృతజ్ఞతలు తెలిపారు.మదర్ డెయిరీ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో గుడిపాటి అమరసింహ రెడ్డి, కరుణాకర్ రెడ్డి,వెలుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కూరెళ్ల రాజాలు,కూరెళ్ల శ్రీనివాస్,జెరిపోతుల నరేందర్,గుండ ఆంజనేయులు, బాలరాజు,సిద్దు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

మైక్ బాక్స్ అందజేత

ఆలేరు రూరల్ :మండలంలోని టంగుటూరు గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ నీల రామన్న జిల్లా పరిషత్ పాఠశాలకు జిరాక్స్ మిషన్,మైకు బాక్స్ మంగళవారం అందజేశారు .ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ జాంగిర్, పాఠశాలల ఉపాధ్యాయులు రాములు, శ్రీనివాస్, చారి ,సంధ్య ,ఉమారాణి ,వార్డు సభ్యులు శేఖర్ రెడ్డి ,నర్సింలు, వాణి ,వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ రీడింగ్ రూంను సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు:విద్యార్థులు, యువతకు ఉపయోగపడేలా ఏర్పాటు చేసిన పబ్లిక్ రీడింగ్ రూంను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ రీడింగ్ రూంను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, యువత, సీనియర్ సిటిజన్స్కు ఉపయోగపడేలా రీడింగ్ రూంలో న్యూస్ పేపర్లు, పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్ తో పాటు ఇతర అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్‌బి.వెంకటయ్య, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబెడ్డి, కమిషనర్ సి. శ్రీకాంత్, కౌన్సిలర్లు దబ్బెటి విజయరమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, కూరెళ్ల కుమారస్వామి, మోత్కూరు గ్రంథాలయ కమిటీ చైర్మెన్ కోమటి మత్స్యగిరి, లైబ్రేరియన్ టి.మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బీర్ల ఐలయ్యను విమర్శించే స్థాయి మీది కాదు'



ఆలేరుటౌన్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్యను బీఆర్ఎస్ నాయకులు కర్ర వెంకటయ్య వాస్పరి శంకరయ్య విమర్శించే స్థాయి కాదని కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు ఎంఏ ఎజాజ్ , కే .వెంకటేశ్వరరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ కార్యక ర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీర్ల ఐలయ్యను విమర్శిస్తే చూడు చూస్తూ ఊరుకోమని ఖబర్దార్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ -ఆలేరు టౌన్

రైలు ఢీకొనివ్యక్తి మృతి చెందిన సంఘటన ఆలేరు పట్టణంలో మంగళవారం జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సుంకర సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన లకాకుల లక్ష్మి నరసయ్య (56) పట్టణంలోని పెద్దమ్మ వాడ దగ్గర ఉన్న ఇంటి నుండి కూరగాయల దుకాణం కు వెళ్తుండగా రైల్వే పట్టాలు దాటుతున్న క్రమంలో కాజీపేట నుండి హైదరాబాద్ వైపు వెళ్లే రైలు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పంచానామా అనంతరం, మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం సమీప బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు. కేసుదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఏకకాలంలో రుణమాఫీ వెంటనే అమలు చేయాలి



●తెలంగాణ రైతు సంఘం జిల్లా కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఏకకాలంలో లక్ష రూపాయల లో రైతులకు రుణాలు మాఫీ వెంటనే చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేక అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజుగౌడ్ డిమాండ్‌చేశారు. రుణమాఫీ చేయాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్షరుణమాఫీని నాలుగు వార్షిక విడతలలో మాఫీ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారనీ గుర్తు చేశారు. ప్రస్తుతం బ్యాంకులో రైతులకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. రైతులు అధిక వడ్డీలకు ప్రయివేటు రుణాలు తెచ్చి వ్యవసాయం చేస్తూ అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రకటించిన మాఫీలో 40 ,66 లక్షల మంది రైతులు రూ. 21,557 కోట్లు బాకి ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించిందని, గుర్తించిన మేరకు రైతుల రుణమాఫీకి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారునగలు తాకట్టు పెట్టిన వారికి కూడా లక్ష లోపు మాఫీ చేస్తామని ప్రభుత్వ జీవోలో చెప్పారు. వారి బాకీలను కూడా విడుదల చేయాలని కోరారు. అనంతరం జిల్లా పరిపాలనాధికారి నాగేశ్వరాచారికిమేమోరాండం సమర్పించి రైతుల సమస్యలు పరిష్కరించాలని , వానాకాలం పంటసాగుకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు సబ్సిడీ పై అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నర్సింహులు, ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా నాయకులు బబ్బూరి పోశెట్టి, భువనగిరి పీఏసీఎస్ డైరెక్టర్ దయ్యాల నర్సింహా, రైతు సంఘంనాయకులు అంబటి సురేందర్ రెడ్డి, వడ్డే బోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామరం : రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను వెంటనే మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకల(శ్రీశైలం అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం తహసీల్దార్ పద్మ సుందరి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వస్తే రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని



ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారని, నాలుగున్నరేండ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీని విస్మరించారన్నారు. ప్రభుత్వం మాఫీ చేస్తుందన్న ఆశతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు భూక్య రమేష్, ముక్కర్ల పూనమ్మ, మైలారం లక్ష్మయ్య , గుల్లని మల్లేష్, గూదే ఎల్లయ్య ,బోదాస్ నరసమ్మ, మల్లేష్, నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన సమీకృత మార్కెట్ పనులు



నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు శాసన సభ్యురాలు , రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా పట్టణంలో ప్రజల సౌకర్యార్థం అటహాసంగా ప్రారంభమైన సామీకృత కూరగాయల, మటన్ ఇతర నిత్యావసర సరుకులు అమ్మేం దుకు, రెండు కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో , రెండు ఎకరాల స్థలంలో నిర్మాణ పనులు గతేడాది చేపట్టారు. 48 రూములతో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పనులు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. 2023 జనవరి మార్చి మధ్యకాలంలో పనులు పూర్తిచేసి సమీకృత మార్కెట్ ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ పనులు నత్తనడకన సాగుతున్నాయి. కాంట్రాక్టర్ పిల్లర్లు స్లాబు వేసి బిల్లులు సకాలంలో రాకపోవడంతో, ముటములే సర్దుకొని ఇతర ప్రాంతంలో పనులు చేసేందుకు వెళ్లిపోయాడు. పనుల నిమిత్తం వివిధ ప్రాంతాల నుండి వచ్చి, కూలీ పనులు చేసే వ్యక్తులు సైతం, పని లేకపోవడంతో తమ ప్రాంతానికి వెళ్లిపోయారు. నిర్మాణ పనులకు వాడాల్సిన యంత్ర సామాగ్రి తో పాటు మిగిలిన సిమెంటు స్టీల్, ఐరన్ మొత్తం ఇతర ప్రాంతాలకు తరలించారు. నిర్మాణ పనులలో పెరిగిన ముడిసారుకు మ్యాన్ పవర్ ధరలు తమకు అనుకూలంగా లేవని, నిర్మాణ పనులకు మరిన్ని నిధులు కేటాయించాలని కాంట్రాక్టర్ కోరుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. వెంటనే సమయకృత మార్కెట్‌కు నిధులు విడుదల చేసి పనులు ప్రారంభం జరిగేలా చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన వ్యాపార వర్గాలు, ప్రజలు ఎమ్మెల్యేను కోరుతున్నారు.

వ్యకాస జిల్లా సదస్సును విజయవంతం చేయాలి



●వ్యకాస జిల్లా అధ్యక్షుడు యాదగిరి

మన తెలంగాణ-మోత్కూరు

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు అమరుడు వేముల మహేందర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఈనెల 21న భువనగిరి జిల్లా కేంద్రంలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి కోరారు. మున్సిపల్ కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమరుడు మహేందర్ సామాన్యమైన పేద కుటుంబం నుంచి వచ్చి చిన్న వయస్సులోనే వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమాల పట్ల ఆకర్షితుడై పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, కూలీ రేట్ల పెంపు, అర్హులకు సంక్షేమపథకాలు, అనేక భూపోరాటాల్లో పాల్గొన్నారని తెలిపారు.జిల్లా నలుమూలల నుంచి కార్మికులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



●ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ- ఆలేరురూరల్

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు .మంగళవారం మండలంలోని శారాజిపేట గ్రామంలో తెలంగాణ శతాబ్ది ఉత్సవాలు భాగంగా విద్యా దినోత్సవంలో మన ఊరు- మనబడి నిధులతో ఆధునీకరించిన ప్రాథమిక పాఠశాలనుభవనాన్ని మండల విద్యాశాఖ అధికారి జయకృష్ణలో కలిసి ప్రారంభించారు. ఈ పాఠశాల 1952లో ప్రారంభించారని ,ఇందులో విద్య నేర్చుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత అసుయంత్ర వ్యవస్థాపకులు చింతకింది మల్లేష్ ది ఈ గ్రామం అని గుర్తు చేశారు. ఈ పాఠశాలలో వాటర్ ట్యాంకు , కిచెన్ షెడ్డు నిర్మించామన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్‌లు ప్రారంభించామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ పద్మ పర్వతాలు ,డీఆర్‌డీఓ నాగిరెడ్డి ,పంచాయతీరాజ్ డీఈ హేమంత్ కుమార్ ,ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీఓ సలీం, ఉప సర్పంచ్ కంతి మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఏ పి ఎం మీనా, పంచాయతీ కార్యదర్శి ఇందిరా, మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య ,వార్డు సభ్యులు దూడల శ్రీధర్ ,పసుపుల సురేష్, సాయికుమార్ ,నాయకులు మురిగాడి అశోక్, రవి, ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, వి బి కే లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : విద్య రంగానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో మంగళవారం మైనార్టీ గురుకుల పాఠశాలలో,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్య దినోత్సవం సందర్భంగా బి ఆర్ఎస్ వి, ఆలేరు పట్టణ అధ్యక్షులు బింగి గణేష్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య, మూడో వార్డు కౌన్సిలర్ బేతి రాములు, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ సీసా రాజేష్, పోరెడ్డి శ్రీను పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, పూల శ్రవణ్,ఎండి ఫయాజ్, కూతాటి అంజన్ కుమార్, జూకంటి వెంకటేష్, కటకం మల్లేశం, చిమ్మి శివమల్లు, ఎండి మదర్, ప్రిన్సిపల్ ,విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



నా తపన మన గ్రామాలభివృద్ధే

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట:నా తపన గ్రామాల సమగ్రాభివృద్ధే అని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని జనం పల్లి గ్రామంలోతెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని, విద్యా దినోత్సవంలో భాగంగా మన ఊరు - మన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జనంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేసి, రాగిజావ తాగించారు. అనంతరం గ్రామంలో రూ. 20 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న పలు సీసీరోడ్లు, డ్రైయినేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, గ్రామ సర్పంచ్ రేఖ యాదయ్య, ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు, వివిధ గ్రామాల సర్పంచులు ఎడ్ల మహేందర్ రెడ్డి, గుత్తా నరసింహారెడ్డి, కోళ్ల స్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉదయ్ రెడ్డి, కార్యదర్శి పోషబోయిన మల్లేశం, నాయకులు పున్న జగన్మోహన్, బండ దామోదర్ రెడ్డి, బద్దుల రమేష్, బత్తుల వెంకన్న, పున్న వెంకటేశం, సల్ల సత్య ప్రకాష్, కోళ్ల కిషన్, వార్డు సభ్యులు పోషబోయిన నరసింహ, సంగిశెట్టి విజయ, వరికుప్పల కిష్టయ్య, నక్క యాదయ్య, చలమల్ల చెన్న కృష్ణారెడ్డి, చలమల్ల శ్రీనివాస్ రెడ్డి, గోగు వెంకటేశ్వర్లు, మెడబోయిన ఉపేందర్, వంగాల యాదయ్య, వెలిశాల మల్లయ్య చారి, నక్క నరేందర్, మేడబోయిన కృష్ణ, చొప్పరి మల్లేశం, నల్ల సైదులు, పనుసం మహేష్, గట్టు కృష్ణ, పోషబోయిన కుమార్, గట్టు శేఖర్ వంగాల సంపత్ చొప్పరి ఉప్పి గట్టు రాములు, చొప్పరి లింగయ్య, అనంతోజు అంజయ్య, కూసని అంజయ్య, ఈషాబోయిన భిక్షం, చలమల్ల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మోత్కూరు ఉన్నత పాఠశాల, అంగడి బజార్ ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా పాఠశాలతో పాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలా అభివృద్ధి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.వెంకటయ్య, కౌన్సిలర్లు బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, కూరెళ్ల కుమారస్వామి, ఎస్ఎంసీ చైర్మన్లు దండ్ల కల్యాణ్, కూరెళ్ల నాగరాజు, హెచ్ఎంలు రాజిడి రవీందర్ రెడ్డి, టి.అంజయ్య, కస్తూర్బా పాఠశాల ఎస్ వో సిహెచ్.యాదమ్మ, ఉపాధ్యాయులు ఇ.రాంప్రసాద్, బి.దుర్గాప్రసాద్, ఎ.వెంకటాచాన్, కె.అరుణాదేవి, సౌజన్య, లలిత, మోహనాచారి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని అనాజీ పురం గ్రామంలోని మండల ప్రాథమిక , జెడ్పీహెచ్ఎస్‌ల్లో మన ఊరు మన బడి కార్యక్రమంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉన్నత పాఠశాల విద్యార్థుల తరగతి గదుల్లో డిజిటల్ క్లాసులకు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ ,ఎ పాఠ్యపుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో



పాటు వారి ఆరోగ్య విషయం లో కూడా శ్రద్ధ వహిస్తుందని విద్యార్థులకు బలమైన పోషకాల కోసం మధ్యాహ్న భోజనం తో పాటు రాగి జావ కుడా అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సూబ్బురు భీరు మల్లయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్, సర్పంచ్ ఎదునూరి ప్రేమలత మల్లేశం, ఎంపిటిసి గును గుంట్ల కల్పన శ్రీనివాస్ గౌడ్, డీఈఓ నారాయణరెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హై స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన న్యాయవాది నరసింహ

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రముఖ న్యాయవాది ఈపూరి నరసింహ దంపతులు మంగళవారం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదాసు కవిత యాదయ్య, ఎంపీటీసీ గాదే పారిజాత ముకుందం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద, మధ్య తరగతి విద్యార్థులు ఎక్కువగా చదువుకుంటున్నారని అలాంటి వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఇతర సామగ్రి అందజేయడం అభినందనీయమన్నారు.విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా రాణించాలని ఎన్ని ఇబ్బందులు ఏర్పడ్డా విద్యాభ్యాసనాన్ని మరువవద్దని న్యాయవాది ఈపూరి నరసింహ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచి రవికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భట్టివిక్రమార్కను కలిసిన పోకల దేవదాసు

నవతెలంగాణ -చిట్యాలటౌన్

సీఎల్పీనేత భట్టి విక్రమార్క పాదయాత్రలో భాగంగా నకరేకల్ నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మంగళవారం ఆయనతో పాదయాత్రలో కలిసి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు నడిచారు. నియోజకవర్గ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యా దినోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా మండలంలోని పాలెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలను మామిడి తోరణాలు,పూలు, బెలూన్లు,ముగ్గులతో అందంగా అలంకరించారు. విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా తెలంగాణ తల్లి,బతుకమ్మ,బోనాలు వివిధ తెలంగాణ పండుగలు,వివిధ తెలంగాణ కవుల వేషధారణలతో విద్యార్థులు,ఉపాధ్యాయులు డప్పుచప్పుల్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ పతాక ఆవిష్కరణ చేసి ప్రజాప్రతినిలచే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంటల వెంకటేశ్వర్లు, పాలెం ఎంపీటీసీ షేక్ యాస్మీన్ నయీమ్, ఉప సర్పంచ్ మల్లా రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్వేత, ఉపాధ్యాయులు టి.నర్సింహమూర్తి, సిహెచ్.నర్సయ్య, సుష్మ, యాదమ్మ పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు తేదీని పొడగించాలి

నవతెలంగాణ -చిట్యాలటౌన్

ప్రభుత్వం వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం ఆర్థిక సహకారాన్ని అందించడానికి లబ్ధిదారుల నుండి దరఖాస్తులు చేసుకోవడానికి ఈ నెల 20 చివరి తేదీగా ప్రకటించిన గడువును పెంచాలని కోరుతూ ఈరోజు చిట్యాల తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేతివృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు అవిశెట్టి శంకరయ్య మాట్లాడుతూ వెనుకబడిన కులాల్లో వృత్తులు చేసుకునే వారు ,అత్యంత పేద వర్గాలు ,చదువు రానటువంటి వారు ఈ తక్కువ సమయాన్ని ఉపయోగించుకోలేకపోవడంతో పాటు కులము ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందడానికి వస్తున్నటువంటి సాంకేతిక కారణాలవల్ల ఇంకా అనేకమంది ఈ పత్రాలను పొందక దరఖాస్తులు చేసుకోలేకపోయారు. అందువల్ల నిజమైన లబ్ధిదారులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరి వారు అభివృద్ధి చెందాలంటే లబ్దిదారులందరూ దరఖాస్తు చేసుకునే విధంగా ప్రభుత్వమే తగిన ప్రచారాన్ని నిర్వహించాన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రుద్రారపు పెద్దలు, జిల్లా కమిటీ సభ్యులు అక్కెనపల్లి నాగయ్య, వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు రూపని శ్రీను ,రూపని లక్ష్మణ్, అర్జున్, యాదయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్బీఐ స్టాఫ్ యూనియన్‌డే వేడుకలు

నవతెలంగాణ-దేవరకొండ

ఎస్బీఐ దేవరకొండ శాఖ సిబ్బంది యూనియన్ డే సందర్భంగా మంగళవారం స్థానిక మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలో ఓబీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్‌వీటీ బ్యాంకు సిబ్బందితో కలిసి వృద్ధులకు బ్రెడ్, పండ్లు,పాలు పంపిణీ చేశారు.అనంతరం ఒక పేద విద్యార్థికి బుక్స్ పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ యూనియన్ ఫౌండర్ వై.తారక్‌నాథ్ 19వ వర్ధంతి పురస్కరించుకొని పలు కార్యక్రమాలు చేపట్టారు.కార్మికుల కోసం అహర్నిశలు శ్రమించి , సుఖ సంతోషాలను వదులుకొని, వారి హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని, అలాంటి మహనీయుల ఆశయ సాధనకు ముందుండాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రెటరీ గోపాల్, శ్రీను, రమేష్, శ్రీధర్, వెంకన్న, సీనయ్య, కలమ్మ, చక్రపాణి, శ్రీకాంత్, పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణచివేయలేరు

నవతెలంగాణ-డిండి

లంబాడీ హక్కుల పోరాటాన్ని అక్రమ అరెస్టులతో అణచివేలేరని లంబాడీ హక్కుల పోరాట సమితి దేవరకొండ నియోజకవర్గ నాయకులు మూడావత్ భీముడునాయక్ అన్నారు.లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమంలో ముందస్తుగా గిరిజన నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా భీముడునాయక్ మాట్లాడుతూ గిరిజనులకు ఇచ్చిన 10శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.గిరిజనబంధు ఇవ్వాలని, గిరిజన యూనివర్సిటీ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు.అరెస్టయిన వారిలో గిరిజన శక్తి డిండి మండల అధ్యక్షుడు మూడవత్ మల్లేష్ నాయక్, డిండి మండల గిరిజన శక్తి ప్రధాన కార్యదర్శి మూడవత్ సతీష్, నాయక్ గిరిజన శక్తి మండల ఉపాధ్యక్షులు మూడవత్ జైపాల్‌నాయక్, తదితరులు ఉన్నారు.

బీసీల ఆర్థికసాయం దరఖాస్తు గడువు పెంచాలి

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులస్తుల కోసం రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తున్న సందర్భంగా దరఖాస్తు గడువును పొడిగించాలని గిరిజన విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మెగావత్ చందునాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆర్థికసాయం పొందుటకు కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి కావడంతో కొంతమందికి అవి పొందడంలో ఆలస్యం అవుతున్నదని తెలిపారు.ప్రభుత్వం ఆలోచించి దరఖాస్తు గడువును జూన్ చివరి వరకు పెంచాలని కోరారు.

ఘనంగా విద్యాదినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హాలియా

ఈ దశాబ్ద కాలంలో తెలంగాణ విద్యారంగంలో గణనీయమైన ప్రగతి సాధించిందని చింతగూడెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు మనబడి రాష్ట్రానికి ఒక వర ప్రధాయిని అని కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ భారీ విద్యా ర్యాలీ నిర్వహించారు. పలువురు తల్లిదండ్రులను విద్యార్థులను ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని సత్యవతి ఉపాధ్యాయులు గడ్డం శ్యాం ప్రసాద్,ఎం.డి. పాషా, పురం వెంకటయ్య సాగర్ల సత్తయ్య పేర్ల వెంకటేశ్వర్లు దూసరి మధు ఈగల లింగయ్య ఎస్.కె రజియా నరసయ్య సుజాత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లోని పాఠశాల,కళాశాలలో విద్యా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.హిల్‌కాలనీలోని బీసీ గురుకులంలో నిర్వహించిన విద్యాదినోత్సవానికి నందికొండ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కర్ణ అనూషరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.పైలాన్ కాలనీలోని శ్రీ అభి రామేశ్వర మోడల్ హై స్కూల్ లో ప్రధాన ఉపాధ్యాయులు శేషు ఆధ్వర్యంలో విద్యాదినోత్సవం నిర్వహించారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండలం కొండూరు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన బండ జహంగీర్,బండ శేఖర్ 25 వేల రూపాయలతో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు రమేష్, సర్పంచ్ మాధవరెడ్డి నరసమ్మ జహంగీర్, శేఖర్‌లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు కృష్ణ జంగయ్య, ఎస్ఎంసీ చైర్మెన్ రాములు పాల్గొన్నారు. మర్రిగూడ మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించిన తెలంగాణ విద్యా దినోత్సవ వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులకు స్కూలు యూనిఫాంలు,పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల కోసం చేపట్టిన పొద్దున్నే రాగిజావను అందజేశారు.మండలంలోని లెంకలపల్లి గ్రామంలో 33 లక్షల రూపాయల మనఊరు మనబడి నిధులతో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్,ఎంపీడీవో జే వెంకటేశ్వరరావు, ఎంఈఓ గురువారావు, ఏపీఎం సంకు హరి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎస్ఎంసి చైర్మన్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



హాలియాలో...

నార్కట్‌పల్లి :నార్కట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అన్ని హంగులతో ఏర్పాటు అయ్యిందని విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు .తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జెడ్పి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కావడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. కళాశాల బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే విద్యార్థులకు చాలా అవస్థలు ఉంటాయని పేర్కొన్నారు .ఇక అలాంటి అవస్థలు ఉండబోవని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని దిగునవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జడ్పిటిసి తరాల బలరాములు ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు,యూనిఫామ్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దుగినవెల్లి ,ముత్యాలమ్మ గూడెం గ్రామ సర్పంచ్ లు వనం సైదమ్మ దుర్గయ్య, సుంకర బోయిన వెంకన్న, ఉప సర్పంచ్ లింగస్వామి, ఎస్ఎంసి చైర్మన్ తరాల సత్యనారాయణ, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మిట్టపల్లి మురళయ్య, స్పెషల్ ఆఫీసర్ చలపతి, పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్,ఉపాధ్యాయులు లలిత జ్యోతి, శ్రీనివాసరావు, లీలావతి, రామ్మోహన్, సైదులు ఉన్నారు.

చండూర్ :తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం గట్టుప్పల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యా దినోత్సవం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారి ఇడం రోజా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం మొదటి విడతలోని గట్టుప్పల గ్రామాన్ని ఎంపిక చేసినందుకు సీఎం కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోనీ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి పదవ తరగతిలో 10 కి 10 సాధించిన చిలుకూరి రిత్విక్ , పెదగాని శివానిలను అధ్యాపక బృందం, తో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గంజి యాదయ్య విద్యా కమిటీ చైర్మన్ లు కృష్ణ జంగయ్య లు పాల్గొన్నారు.

నేడు ఆధ్యాత్మిక దినోత్సవం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగానేడు నల్గొండ నియోజకవర్గం నల్గొండ పట్టణం లో ప్రసిద్ధ చాయా సోమేశ్వరాలయంలో నిర్వహించనున్న ఆధ్యాత్మిక దినోత్సవం ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి.రమణాచారి మంగళవారం పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం పాన్‌గల్‌లోని శ్రీ ఛాయా సోమేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణం లో విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పాటు దేవాలయం చైర్మెన్ అనంత రెడ్డి, మున్సిపాలిటీ ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలివ్వాలి

నవతెలంగాణ-చండూరు

అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్‌అన్నారు. మంగళవారం చండూర్ తహసిల్దార్ అర్చన రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇండ్ల స్థలాలు ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు కేటాయిస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల భూములను ఇండ్ల స్థలాలకే కేటాయించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. .ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంక్మి మండల కమిటీ సభ్యులు చిట్టి మల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, బురకల అంజయ్య, జిల్లా వెంకన్న, ఈరటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జానారెడ్డి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి పుట్టినరోజు సందర్భంగా హిల్‌కాలనీలోని మాజీ మత్రిరి జానారెడ్డి నివాసంలో మంగళవారం టీపీసీసీ డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్ర శేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రమావత్ శంకర్ నాయక్‌లు కేక్ కట్ చేశారు.జానారెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ బైకాని లక్ష్మయ్య, పొదిలి కృష్ణ, కోటనాగిరెడ్డి, తుమ్మలపల్లి రంగారెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, తుమ్మలపల్లి సుధాకర్ రెడ్డి,ఉంగరాల శ్రీనివాస్, సల్ల హనుమంత్‌రెడ్డి, మేకల శ్రీకాంత్, మాలె భాస్కర్‌రెడ్డి, కందుల రమణారెడ్డి, ఆనంద్, కిషన్‌నాయక్, శ్రీనునాయక్ , సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర:పెద్దవూర మండల కేంద్రంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అదేవిదంగా మండలకేంద్రంలో వృద్ధులకు, వికలాంగులకు బ్రేడ్, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఊరేవెంకన్న,కాటేపల్లి వెంకటయ్య, కోటఅంజి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కిలారి మురళియాదవ్, యువజన నాయకులు శంకర్, రాజు, వెంకన్న,రఘు, శివ, కొండలు, చిన్ని, అంజి, నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ శిశు జననాల బోర్డులు ఏర్పాటు

నవతెలంగాణ-పెద్దవూర

కేంద్ర ప్రభుత్వం జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీకేంద్రాలలో 31 మండలాలలో మండలానికి 03 బోర్డులు చొప్పున 93 బోర్డులు ఐసీఐడీఎస్ పరిధిలో శిశు జననాల వివరాలు తెలిపే బోర్డులను ఆయా గ్రామాల పంచాయితీలో మంగళవారం ఏర్పాటు చేశారు.ప్రతి మండలంలో మొదటి విడతలో మూడు అంగన్‌వాడీకేంద్రాలకు బోర్డులు ఏర్పాటు చేశారు.అనుముల ప్రాజెక్టుపరిధిలోని పెద్దవూర, తిరుమలగిరిసాగర్, అనుముల, నిడమనూరు, త్రిపురారం మండలాలలో 18 గ్రామపంచాయతీలలో వీటిని ఏర్పాటు చేశారు.పెద్దవూర మండలంలో పెద్దవూర, నాయినవానికుంటతండా, బాసోనిబావితండాలో చార్టులు ఏర్పాటు చేశారు.వీటిపై ప్రతినెలా ఎంతమంది డెలివరీ అయ్యారు, పాపా లేక బాబా అనే విషయాలను చార్టుపై నమోదు చేయాలసి ఉంటుంది.

రగులుతున్న లక్ష్మీపురం కాలనీ

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం కాలనీలో పేద ప్రజలకు చెందిన 33 ఇండ్లను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ జర్నలిస్టులకు కేటాయించడంతో రగిలిపోతున్నారు. మంగళవారం లక్ష్మీపురం కాలనీకి ఇండ్లను స్వాధీనం చేసుకోవడానికి మున్సిపాలిటీ అధికారులు రావడంతో పేద ప్రజలు నాయకులు వారిని అడ్డుకున్నారు. వారితో వాగ్వాదానికి దిగారు. పేద ప్రజలు కట్టుకోవడానికి బిల్లులు



ఇవ్వాల్సింది పోయి ఉన్న ఇండ్లను మరొకరికి కట్టబెట్టడం ఏంటని మాజీ కౌన్సిలర్ సైదుబాబు ప్రశ్నించారు. బిల్లులు రాకపోవడంతో ఇండ్లు నిర్మించుకోలేకపోయారని కనీసం వారికి చెప్పకుండా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వారి స్థలాలను ఇండ్లను మరొకరికి కేటాయించడం ఏంటని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా చేరుకోవడంతో మరింత ఆందోళన కావడంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దారు.

గ్రంథాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత



- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, నిధులు కేటాయిస్తుందని, నిరుద్యోగ యువతకు మంచి పుస్తకాలతో పాటు, రుచికరమైన భోజనం వసతి కూడ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి చెప్పారు. జిల్లా గ్రంథాలయం ఆవరణలో కాంపిటేటివ్ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న మహిళా అభ్యర్థులు చదువుకోవడానికి నిర్మాణం చేసిన అదనపు షెడ్ ను మంగళవారం విద్యా దినోత్సవం జరుపుకుంటున్న రోజున మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పరీక్షలు, పోటీ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న యువతకు గ్రంథాలయం నందు మధ్యాహ్న భోజనం వసతి ఏర్పాటు చేసిన మంత్రి జగదీష్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. జిల్లా గ్రంథాలయం నందు ప్రతిరోజు 200 మంది యువకులు, 120 మంది మహిళలు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవడానికి వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు, కౌన్సిలర్ లు తాహేర్ పాషా, నిమ్మల స్రవంతి, కో ఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, రియాజుద్దిన్, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, ఉప్పల ఆనంద్, కక్కిరేణి నాగయ్య, కుంభం రాజేందర్, శభరినాథ్ , సయ్యద్ సలిం, జలీల్, ఇరుగు కోటేశ్వరి, కరుణ శ్రీ, కల్లెపల్లి మహేశ్వరి, గ్రంథాలయ కార్యదర్శి కెవి సీతారామ శాస్త్రి, లైబ్రేరియన్ లు శ్యామ్ సుందర్ రెడ్డి, ఎమ్ వి రంగారావు, కె.విజయ భాస్కర్, పి.ప్రజన తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-చండూర్

గట్టుప్పల మండల కేంద్రానికి చెందిన నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన గజం ప్రతాప్ అనారోగ్యం తో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం సి ఎం ఆర్ ఎఫ్ నిధుల నుండి ఎల్ ఓ సి ని మునుగోడు శాసన సభ్యులు కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రూ.100000 మంజూరీ చేయించారు. ఉత్తర్వులను హైదరాబాద్ లోని ఎమ్మెల్యే ఇంటి నందు వారికి అందజేశారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు అండగా నిరంతరం పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో బీఆర్ ఎస్ గట్టుప్పల మండల కన్వీనర్ ఇడం కైలాసం, బి ఆర్ ఎస్ చండూరు మండల కోశాధికారి బరిగెల అశోక్, పాల్గొన్నారు.

ఇంటికి సాగనంపే రోజులు దగ్గరపడ్డాయి

నవతెలంగాణ -నల్గొండకలెక్టరేట్

తెలంగాణ ప్రజలను మాయ మాటలు చెప్పి తొమ్మిదేండ్లు అధికారాన్ని అనుభవించిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికి సాగనంపే రోజులు దగ్గడం పడ్డాయని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు పేర్కొన్నారు. ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో 1300 మంది విద్యార్థి అమరులు బలిదానాలు చేశారని , నీళ్లు నిధులు నియామకాలు ఎవరి పాలు అయ్యాయో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసని కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర మహిళా నాయకురాలు కవిత జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాకార్యదర్శిగా ధర్మార్జున్

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాకార్యదర్శిగా జిల్లా కేంద్రానికి చెందిన న్యాయవాది తెలంగాణ ఉద్యమనాయకుడు ధర్మార్జున్ ను ఆ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొ.కోదండరాం నియమించారు.ఇటీవల జూన్ 18న హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కమిటి సమావేశంలో ఈ నిర్ణయం ప్రకటించడం జరిగింది.ధర్మార్జున్ ప్రగతి విద్యార్థి ఉద్యమంలో, విప్లవ ప్రజా ఉద్యమంలో, క్రియాశీలక పాత్ర పోషించారు. తెలంగాణ విద్యావంతుల వేదిక నియోజకవర్గం కన్వీనర్ గా తెలంగాణ భావజాల వ్యాప్తి చేస్తూ



నియోజకవర్గ వ్యాపితంగా ,గ్రామాలలో సదస్సులు , మీటింగ్ లు నిర్వహించారు. ఉవ్వెత్తున లేచిన తెలంగాణ ఉద్యమంలో సూర్యాపేట కేంద్రంగా జేఏసీ చైర్మన్ గా ఈ ప్రాంతంలో నాయకత్వం వహించారు.అనేక పోరాటాలు నిర్వహించి సకలజనుల ను ఈ ప్రాంత ఉద్యమ కారులను సమన్వయం చేస్తున్న క్రమంలో అనేక కేసులను ఎదుర్కొని జైలుకు వెళ్ళాడ%శీ% జరిగింది. సూర్యాపేటలో వందల రోజులు నిరాహార దీక్ష శిబిరాలు నిర్వహించడంలో ప్రధాన పాత్ర పోషించారు. టీజేఏసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా ఉద్యమంలో సూర్యాపేట కు తగిన గుర్తింపు తేవడంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ అనంతరం నాటి జేఏసీ నేత కోదండరాం తో పాటే కొనసాగుతూ సామాజిక, ప్రజాస్వామిక తెలంగాణ సాధనకు ఉద్యమిస్తున్నారు. కోదండరాం నాయకత్వంలో తెలంగాణ జనసమితి ఏర్పాటులో క్రియాశీలక బాధ్యుడు గా వున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ధర్మార్జున్ రాష్ట్ర ప్రధాకార్యదర్శి గా, నియోజకవర్గం ఇంచార్జి గా కొనసాగుతున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిగా ధర్మార్జున్ ను కోదండరాం ప్రకటించారు. ఇటీవల సూర్యాపేట లో రాష్ట్ర ప్లీనరీ అనంతరం రాష్ట్ర కమిటీ పునర్నిర్మాణం లో భాగంగా కొత్త కమిటి లో ధర్మార్జున్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా కోదండరాం నియమించారు. తనను రాష్ట్ర ప్రధాకార్యదర్శి గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం కు ధర్మార్జున్ కృతజ్ఞతలు చెప్పారు.

కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యా దినోత్సవాలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తిరుమలగిరి మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం ఘనంగా తెలంగాణ విద్యా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినిలతో బడిఈడు గల పిల్లలందరిని బడిలో చేర్పించాలంటూ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా సైన్స్ ఉపాధ్యాయురాలితో సైన్స్ పై అవగాహన కల్పించారు. పాఠశాలలో విద్యా దినోత్సవ సందర్భంగా విద్యార్థినిలకు ఏకరూప దుస్తులను, పుస్తకాలను పంపిణీ చేసి రాగిజావను అందించారు. అనంతరం పాఠశాల ప్రత్యేక అధికారిని ఆర్. సుస్మిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎందరో ఉన్నత స్థానంలో ఉన్నారని, బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధి, గురుకుల విద్యాలయాలు ఏర్పాటు, మరియు బాలికల వసతి గృహాలలో కాస్మెటిక్ కిట్లు, స్కాలర్షిప్ నెలకు వంద రూపాయలు, నాణ్యమైన ఆహారం అందించడం కోసం డైట్ చార్జీల పెంపు, మరియు రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నుండి కేజీ టు పీజీ వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన లాంటి అభివృద్ధిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు కవిత, వాణిశ్రీ, కళావతి, ఇందిర, యశోద, శిరీష, సంతోష, సునీత, మమత మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా ఉపాధ్యాయుల కృషి చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు మంగళవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా టౌన్ హాల్లో జరిగిన విద్యాశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు సామాజిక అవగాహనను పెంచే విద్య నేడు విద్యార్థులకు చాలా అవసరం అన్నారు మూసా విద్యా విధానం వల్ల డిగ్రీలు సాధించవచ్చు సీతఃపోలుగా ఉద్యోగాలు సంపాదించవచ్చు కానీ సామాజిక అవగాహన రాదన్నారు ప్రపంచంలో మారుతున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ప్రతి ప్రభుత్వ పాఠశాల కూడా తగిన గుర్తింపు తీసుకొచ్చుకోవాలన్నారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గేల్లీ అర్చన రవి ఎంపీపీ గూడెం శ్రీనివాస్ సైదా నాయక్ మరియు వివిధ పాఠశాలల కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

భట్టి పాదయాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భట్టి పాదయాత్ర 21వ తేదీన సాయంత్రం సూర్యాపేట రూరల్ మండలంలోని వెదిరెవారి గూడెం వద్ద ప్రవేశించనుందని, భట్టి కి ఘనస్వాగతం పలకడానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు.భట్టి విక్రమార్క నిర్వహించే పాదయాత్ర 21వ తేదీ నుండి 22, 23 వ తేదీ వరకు మూడు రోజుల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు.సూర్యాపేట మండలం పట్టణంలోని ప్రధాన వీధుల నుండి, చివ్వెంల మండలంలోని పలు గ్రామాల ద్వారా పాదయాత్ర నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.ఈ పాదయాత్ర సందర్భంలో సూర్యాపేట పట్టణంలో ప్రధాన కూడలి వద్ద పెద్ద సంఖ్యలో జన సమీకరణ చేసి ఒక కార్నర్ మీటింగ్ కూడా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. కార్నర్ మీటింగ్ లో మల్లు భట్టి విక్రమార్క తో పాటు ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, నల్లగొండ పార్లమెంటు సభ్యులు ఉత్తం కుమార్ రెడ్డి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొంటారని చకిలం తెలిపారు. పాదయాత్ర నిర్వహణ తదితర అంశాలపై నకిరేకల్ నియోజకవర్గం లో ఉన్న పాదయాత్ర శిబిరం వద్ద సి.ఎల్.పి. నేత భట్టి విక్రమార్క తో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సమావేశం అయి, మూడు రోజులపాటు సూర్యాపేట నియోజకవర్గం లో జరిగే పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఏర్పాట్లు, కార్నర్ మీటింగ్ విజయవంతం, ప్రస్తుతం పాదయాత్ర సాగుతున్న తీరు, ప్రస్తుత రాష్ట్ర రాజకీయాలపై వారిరువురు చర్చించుకున్నట్లు చకిలం తెలియజేశారు.శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్క ప్రతిష్ఠాత్మకంగా సూర్యాపేట నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ను, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చకిలం కోరారు.

ఉచిత న్యాయ సలహాదారుల న్యాయవాదిగా సుంకరప్రదీప్తి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీకి చెందిన సీనియర్ మహిళ న్యాయవాది సుంకర ప్రదీప్తి కి తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ నుండి అరుదైన పురస్కారం లభించింది.హుజూర్ నగర్ మండల న్యాయ సేవాధికార సంస్థలో ప్యానల్ న్యాయవాది గా పనిచేస్తున్న సుంకర ప్రదీప్తి ఉచిత న్యాయ సలహా దారుల న్యాయవాది గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రెటరీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. హుజూర్ నగర్ న్యాయవాదుల ప్యానెల్ నుండి ఐదుగురు న్యాయవాదులకు ఈ అవకాశం దక్కగా అందులో ప్రదీప్తి ఒకరు.స్వతహాగా న్యాయవాదిని నియమించుకోలేని వారికి చైర్మన్



ఆదేశాల మేరకు ఉచిత న్యాయవాదిగా వారి తరపున వాదించవలసి ఉంటుంది. అలాగా న్యాయ సేవా సంస్థకు సంబంధించిన అన్ని కార్యక్రమాలలో భాగస్వామ్యం ఉంటుంది. నూరు పాళ్ల అర్హత కలిగిన న్యాయవాది సుంకర ప్రదీప్తి కి ఈ పదవి దక్కడం పట్ల పట్టణ ప్రజలు న్యాయవాదుల సంఘం శుభాకాంక్షలు తెలిపారు.

గిరిజన నాయకుల అరెస్టు

చివ్వెంల: ఎల్ హెచ్ పీఎస్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం కు తరలి వెళ్లకుండా మంగళవారం మండలంలోని గిరిజన నాయకులను అరెస్ట్ చేసి చివ్వెంల పోలీస్ స్టేషన్ కు తరలించారు. ధర్నాకు తరలి వెళ్తున్న ఎల్ హెచ్ పి ఎస్ మరియు వివిధ సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని.. లంబాడి హక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధరావత్ భిక్షంనాయక్ అన్నారు.ఎఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, మంగ్త నాయక్, నాగేందర్ నాయక్, చిన్నా నాయక్ ,రమేష్ నాయక్, హరినాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు గుర్తించి క్లబ్‌లో చేరిన సేవకులు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను చూసి చాలా ఉత్తమమైన సేవలు చేస్తున్న క్లబ్ ను ఆశీర్వదిస్తూ మేము కూడా సేవ చేయడానికి మీ క్లబ్లో చేరుతామని అధ్యక్షుడు జలగం రామచంద్రయ్య గౌడ్ ను వారు అడగగానే వారిని లయన్స్ క్లబ్ లోకి స్వాగతించారు. వారికి లయన్స్ క్లబ్ తరపున ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఐతా శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్, నూతనంగా చేరిన సభ్యులు లయన్ పోతరాజు అఖిల్ ,లయన్ గుగులోతు రమేష్, లయన్ దొంతర బోయిన యాదగిరి, లయన్ పోలోజు విజయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ ర్యాంకర్‌కు సన్మానం

సూర్యాపేట: అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి పథంలో దూసుకు పోతున్న సూర్యాపేట విద్యా రంగంలో కూడా జాతీయ స్థాయిలో ఘనమైన ర్యాంకులు సాధిస్తూ ఉండడం ఎంతో గర్వకారణం అన్ని అని రాష్ట్ర విద్యుత్ శాఖా గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. జే.ఈ.ఈ అడ్వాన్స్ లో ఓ.బి.సి. కేటగిరిలో 396 వర్యాంకు సాధించిన దేశగాని చెన్న కేశవగౌడ్‌ను మంగళవారం స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థలో ఆయన ఘనంగా సన్మానించిన అనంతరం మాట్లాడారు.ఈ సందర్భ వారి తల్లిదండ్రులు దేశగాని వెంకటేశ్వర్లు, మల్లీశ్వరీలకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నిర్మల శ్రీనివాసగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు.

వాలంటరీ నియమకంపై హర్షం వ్యక్తం చేసిన వాలంటీర్లు

నాగారం: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యార్థి దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల పర్యటనలో భాగంగా విద్యా వాలంటీర్లను తీసుకోనున్నట్లు మంత్రి కేటీఆర్ ప్రకటనపై విద్యా వాలంటరీ మల్లెపాక యాకయ్య హర్షం వ్యక్తం చేశారు మంగళవారం నాగారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యా వాలంటీర్లు తరపున కృతజ్ఞతలు మంత్రి కేటీఆర్ కు తెలుపుతున్నట్లు తెలిపారు.

సిరిచందన్‌కు షీల్డ్ అందజేత

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో జెడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి చదివిన సిరి చందన్‌కు 9.2మార్కులు రావడంతో గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి విద్యా కమిటీ చైర్మన్ రాజబోయిన కొండల్ మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించి షీల్డ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు సత్యవతి, రమేష్, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పలకలు, పండ్లు పంపిణీ

నవతెలంగాణ-మోత్కూరు

మున్సిపల్ కేంద్రంలోని అంగన్ వాడి కేంద్రం-1లో మంగళవారం ఎస్‌బీఐ మోత్కూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పలకలు, కంపాస్ బాక్స్ లు, పండ్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. వై.తారకనాథ్ 4వ వర్ధంతి సందర్భంగా స్టేట్ బ్యాంక్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్టునిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, అంగన్వాడి టీచర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

సంధ్యపై ఉపా కేసు ఎత్తివేయాలని నిరసన

నవతెలంగాణ -ఆలేరురూరల్

ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంధ్య పై ఉపా కుట్ర కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి , గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజు ,నాయకులు మామిడాల సోమయ్య, పైసా రాందాసు, మామిడాల బాల మల్లేష్ ,ఎర్రవెల్లి ఐలయ్య, కోలాసోములు, గుండె బాల నర్సయ్య ,మామిడాల ప్రవీణ్ ,మధు తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్స్ మండల అధ్యక్షునిగా నరసింహారెడ్డి

నవతెలంగాణ- బీబీనగర్

ఫొటోగ్రాఫర్స్ మండలకమిటీ నూతన అధ్యక్షునిగా యాస నరసింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవరెడ్డి తెలిపారు, మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా శివరాం రెడ్డి, ఉపాధ్యక్షులు బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా నెల్లుట్ల బాలకృష్ణ, కోశాధికారిగా ఎలిమినేటి శ్రీకాంత్ రెడ్డి, కుటుంబ భరోసా ఇన్‌చార్జి సురేష్, కార్యవర్గ సభ్యులు ప్రసన్నకుమార్, లింగస్వామి, మనోహర్, లను ఎన్నుకున్నారు, సందర్భంగా నూతన అధ్యక్షులు నరసింహారెడ్డిని సభ్యులు ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో మొరిగాడి శ్రీనివాస్, దేవరపల్లి దశరథ, నోముల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం నవీన్‌గా గుర్తింపు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

గుర్తు తెలియని మృత దేహం లభించిన సంఘటన మండలంలోని రాయగిరి సమీపంలో సురేంద్రపురి వద్ద మంగళవారం చోటు చేసుకుంది. కాగా భువనగిరి రూరల్ ఎస్సై దిలీప్ కుమార్ మిస్సింగ్ కేసుగా నమోదు చేసి సమాచారం ఇతర పోలీస్ స్టేషన్లకు అందించారు. బాగా అతను భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ కి చెందిన అలుకుంటా నవీన్ గా (29) గుర్తించారు. అతని సోదరుడు అలుకుంటా ప్రవీణ్ కుమార్ భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పట్టణానికి చెందిన నవీన్ ప్రైవేట్ ఎంప్లాయిగా ఉద్యోగం చేసేవాడని తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు రూరల్ ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు.



సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని నమిల, రాజపేట, బూరుగుపల్లి, బొందుగుల గ్రామాలకు చెందిన ఏడుగురికి సీఎం సహాయనిధి చెక్కులు రూ. 3,14500 మంగళవారం జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ సందుల భాస్కర్ గౌడ్, సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, గుర్రం నరసింహులు, , పల్లె సంతోష్ గౌడ్, పాండవుల బిక్షపతి ,కటకం స్వామి ,దొంకన మహేందర్ గౌడ్ ,వరిమడ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అండర్ పాస్ బాధితుల్లో అందరికీ అందని నష్టపరిహారం

- నష్టపరిహారం అందాకే ఖాళీ చేస్తామంటున్న బాధితులు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

రైల్వే గేట్ అండర్‌పాస్, రోడ్డు విస్తీర్ణ వెడల్పు లో భాగంగా ఇండ్లు కోల్పోతున్న బాధితులకు తగిన విధంగా నష్టపరిహారం అందరికీ అందలేదు. నష్టపరిహారం అందాకే ఇండ్ల నుండి ఖాళీ చేస్తామని బాధితులు పేర్కొంటున్నారు. 2022 డిసెంబర్‌లో టోకెన్లు వచ్చినప్పటికీ అకౌంట్లో ఇంతవరకు డబ్బులు పడలేదని, కొందరికి డబ్బులు చెల్లించారు మాకు చెల్లించాకే పనులు ప్రారంభించాలని రైల్వే గేట్ అండర్‌పాస్‌లో ఇండ్లు కోల్పోతున్న బాధితులు ఆర్ అండ్ బీ, రెవిన్యూ అధికారులకు చెబుతున్నారు. తన తండ్రి అబుబకర్ పేరు మీద రైల్వే గేట్ ఆవరణలో ఇంటి స్థలం ఉందని ,ప్రభుత్వ అధికారులు 18 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పినప్పటికీ ఇంతవరకు అకౌంట్లో డబ్బులు జమ వేయలేదని వారి కుమారులు తెలిపారు. తనకు ఇల్లు లేదని కిరాయికి ఇల్లు దొరుకుతలేవని, అధికారులేమో వెంటనే కూలగొడుదాం ఇల్లు ఖాళీ చేయమని బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారని వారు ఆరోపిస్తున్నారు . తన తండ్రికి మేము ఆరుగురు కుమారులమని దిక్కుతోచని



స్థితిలో ఉన్నామన్నారు. గుండు శ్రీశైలం, గౌడ సంఘం, మొరిగాడి శంకరయ్య మొరిగాడి విద్యాసాగర్, పద్మశాలి సంఘం, మొహమ్మద్ వాయిద్ ఖాన్, మహమ్మద్ అబీబకార్, సయ్యద్ గోరీ, సిపిఐ ఎం పార్టీ కార్యాలయం , నీల గౌరమ్మ దేవాలయం, పడాల రవి, సత్తయ్య, బోలగాని శ్రీధర్, బాధితులు కాగా వీరికి నష్టపరిహారం 78 లక్షల 89 వేల, 759 రూపాయలు రావాల్సి ఉంది . వెంటనే తగిన నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే ఇండ్లను తొలగించాలని వారు, ప్రభుత్వ అధికారులను ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గత సంవత్సరం 2022 డిసెంబర్ నెలలో బాధితులకు టోకెన్లు రెడీ చేశారు. ప్రభుత్వ నుండి డబ్బులు బాధితులకు అందకపోవడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి.

పూర్తిస్థాయిలో బాధితులకు వెంటనే తగిన నష్టపరిహారం చెల్లించాలి -సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్



ఆలేరు పట్టణంలోని రైల్వే గేట్ అండర్‌పాస్ రోడ్డు వెడల్పులో ఇల్లు కూలిపోతున్న బాధితులకు ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో తగిన నష్టపరిహారం అందలేదు. ఇప్పటివరకు దాదాపు 12 మంది వరకు నష్టపరిహారం అందక, డబ్బుల కోసం కండ్లల్లో ఒత్తులేసుకొని ఎదురు చూస్తున్నారు. గతేడాది డిసెంబర్ నెలలో బాధితులు అందరికీ పూర్తిస్థాయిలో డబ్బులు జమ చేస్తామని చెప్పి టోకెన్లు ఏర్పాటు చేశారు. ఖజానాలో డబ్బులు లేవని అధికారులు చెబుతున్నారు. పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించడంలో మాత్రం ప్రభుత్వం, సంబంధిత అధికారులు విఫలమయ్యారు. డబ్బులు వచ్చినప్పుడు తీసుకోవాలని, రాని బాధితులను అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. దాదాపు 79 లక్షల రూపాయలు బాధితులకు చెల్లించాలి . బాధితులకు బెదిరింపులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోబోం. నష్టపరిహారం అందని బాధితులకు చెల్లించాలి. ఆ తర్వాతనే ఇండ్లను తొలగించాలి.

హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

నవతెలంగాణ - భువనగిరి

చౌటుప్పల్ మండలం విజయవాడ రహదారి లోని పలు హోటల్స్ పై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి మంగళవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. హోటల్స్ అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హోటల్స్ నుంచి ఆహారంశాంపిల్స్‌ను సేకరించి హైదరాబాద్‌లోని టెస్టింగ్ ల్యాబ్ కు పంపించారు. సేకరించిన ఆహారం శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని ప్రజలకు అందించే ఆహారపదార్థాలుశుభ్రంగా ఆరోగ్యవంతంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హెచ్చరించారు.

కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఎస్ఎంసీ చైర్మెన్ అవార్డు

నవతెలంగాణ- మోత్కూర్



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ దండ్ల కళ్యాణ్ యాదాద్రి కలెక్టర్ పమేలా సత్పతి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఎస్ఎంసీ చైర్మన్ అవార్డు అందుకున్నారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి అన్ని విధాల అభివృద్ధి చేసినందుకుగాను మండల ఉత్తమ పాఠశాల అభివృద్ధి చైర్మన్ అవార్డును మంగళవారం కలెక్టరేట్ లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన విద్యా దినోత్సవంలో ఆయన అందుకున్నారు. పాఠశాలకు ఉత్తమ అభివృద్ధి అవార్డు రావడం పట్ల హెచ్ఎం రవీందర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



నవతెలంగాణ- బీబీనగర్

మండలంలోని భట్టు గూడెం లో గల అయ్యప్ప ఫెర్టిలైజర్స్, విఘ్నేశ్వర ఫెర్టిలైజర్స్, రాఘవాపురం గల రైతు సేవ కేంద్రం బీబీనగర్ గ్రామంలో గల ఆర్ఎస్ ఫామ్ కేంద్రాలను మంగళవారం వ్యవసాయ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా దుకాణ డీలర్లతో మాట్లాడుతూ కల్తీ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించొద్దని, అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, ఈ తనిఖీల్లో అధికారులు నీలిమ ఆజాద్ అలీ ఖాన్ దీప్తి , తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజాపేట

మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం 315 వ రోజు కొనసాగింది. ఈ దీక్షకు చల్లూరిచిన్నపోచయ్య ,కనుగంటిశ్రీనివాస్ రెడ్డి, బండిరోజు,వెంకటేశం, చెన్నబాపూర్, నర్సింహులు, కలుకుట్లకొమురయ్య ఎలగందులశ్రీనివాస్ ,బొమ్మనరేష్, , కొన్నెమల్లయ్య, కటకంనగేష్, కటకంశివ, బొమ్మనరేష్ , కటకంప్రశాంత్ ,కటకంగణేష్, గణపురంనర్సింహులు ,బోగగణేష్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపిటిసి బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్,మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, గుర్రం సిద్దిరాములు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు నాలుగు నెలల నుండి జీవితాలు రాకపోవడంతో మంగళవారం గ్రామపంచాయతీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..నెలవారి జీతాలు కూడా సరిగ్గా ఇవ్వకపోవడంతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు. అధికార దృష్టి సారించి తమ గోడును పట్టించుకోవాలని వేడుకుంటున్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ అధికారులకు తెలియజేస్తానని తెలపడంతో ధర్నా విరమించారు.

మున్సిపల్ చైర్మెన్ శంకరయ్య పరామర్శ

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

పట్టణ కేంద్రంలోని సిల్క్ నగర్ కాలనీకి చెందిన సీనియర్ పాత్రికేయుడు చింతకింది వెంకటేశ్వర్లు తండ్రి చింతకింది వాసుదేవ్ కొంతకాలంగా అనారోగ్యానికి గురై బాధపడుతూ ఇటీవల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య సీనియర్ పాత్రికేయుడు చింతకింది వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి, వాసుదేవ్ చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మరియు మూడవ వార్డు కౌన్సిలర్ భేతి రాములు, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, చిమ్మి శివ మల్లు, కటకం బాలరాజు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



సంపత్‌కు సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

బీఆర్ఎస్ ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన దయ్యాల సంపత్ ని మంగళవారం పీఏసీఎస్ డైరెక్టర్ బీస కృష్ణంరాజు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పొన్నాల నవీన్ రెడ్డి , బండి సాయి, ఆడెపు బాలస్వామి, పాసిగంటి శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, అజయ్, రాజు, బాలరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.